VISALAANDHRA VIJAYAWADA Phone No. 370

4 పేజీలు 6 నయాపైసలు రిజిష్టర్డు నెం A 193

ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల విద్యార్థుల సమ్మె

హైదరాబాద్, ఆగస్టు 6

తమకోర్కెలపట్ల అధికారులు చూపుతున్న నిర్లక్ష్యానికి నిరసనగా ఇక్కడ ఉన్న ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల విద్యార్థులు శాలబహిష్కరణం లేకుండా నిన్న సమ్మె ప్రారంభించారు. (వి. వి.)

విశాలాంధ్ర

సంపుటి 7 • విజయవాడ గురువారం శ్రావణం 16-1880 [ఆగస్టు 7-1958] • సంచిక 138

కిలో జోన్
అతిశక్తిగల నల్లి వినాశిని
1 బాక్స్ సీసా 75 న. పై.
వెస్టరన్ ఇండియా కెమికల్ కో.,
బొంబాయి - 2

'ఐరాస జనరల్ అసెంబ్లీని వెంటనే సమావేశ పర్చాలి'

అయిదురాజ్యాల శిఖరాగ్ర సభకు నిరాకరించిన ఐక్, మాక్ లకు కృశ్చేవ్ జవాబు

శిఖరాగ్ర చర్చల విషయంలో ఆంగ్లో-అమెరికన్ వైఖరి శోచనీయమని విమర్శ

లండన్, ఆగస్టు 5

పశ్చిమాసియా పరిస్థితిని చర్చించేందుకు వెంటనే ఐరాస జనరల్ అసెంబ్లీని సమావేశ పర్చాలని సోవియట్ ప్రధాని కృశ్చేవ్ సూచించారు.

అయిదు రాజ్యాల శిఖరాగ్ర సభను జరపటానికి పశ్చిమ రాజ్యాలు నిరాకరించినవి కనుక జనరల్ అసెంబ్లీని జరపాలని అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌కు వ్రాసిన జాబులో కృశ్చేవ్ సూచించారు.

ఈ విషయాన్ని టాస్ వార్తా సంస్థ ఈవేళ ప్రకటించింది.

అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా, భారతదేశాల అధిపతులు, ఐరాస ప్రధాన కార్యదర్శితో కలిసి పశ్చిమాసియా పరిస్థితిని చర్చించాలంటూ సోవియట్ చేసిన సూచనను అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌గానీ, బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్‌గానీ అంగీకరించలేదనీ, ఇది చాలా విచారకరమైన విషయమనీ కృశ్చేవ్ తన లేఖలో పేర్కొన్నారు.

పశ్చిమాసియాలో ఆంగ్లో-అమెరికన్ దురాక్రమణను వెనువెంటనే నిరోధించేందుకు అవసరమైన చర్యలన్నింటినీ తీసుకోవాలని సోవియట్ ప్రభుత్వం నిశ్చయించింది. లెబనాన్, జోర్డాన్‌లనుంచి అమెరికా, బ్రిటిషు సేనలను తక్షణం ఉపసంహరించే విషయం చర్చించేందుకు ఐరాస జనరల్ అసెంబ్లీని సమావేశ పర్చవలసిందిగా కోరమని ఐరాసలోని సోవియట్ ప్రతినిధికి ఆకాశం పంపినట్లు ఐసెన్‌హోవర్‌కు వ్రాసిన లేఖలో కృశ్చేవ్ పేర్కొన్నారు.

సర్వసభ్య సమావేశం ఫలప్రదం కాగలదనే ఆశాభావం

కృశ్చేవ్ తన జవాబులో ఇంకా ఈ దిగువ అభిప్రాయాలు వెలిబుచ్చారు:

ఐరాస సర్వసభ్య సమావేశంలో పెద్ద రాజ్యాలూ, చిన్న రాజ్యాలూ కూడా ఉంటాయి. కాబట్టి ఆ సమావేశంలో పశ్చిమాసియా సమస్యను చర్చకు పెట్టడంవల్ల, బ్రిటన్, అమెరికాలు పశ్చిమాసియాలో సైనికజోక్యం ద్వారా తెచ్చిపెట్టిన యుద్ధ ప్రమాదాన్ని తొలగించి, అక్కడ ప్రశాంతపరిస్థితులను తిరిగి నెలకొల్పగల మార్గాలను కనిపెట్టడం సాధ్యం కాగలదని ఆశిస్తున్నాను.

సోవియట్ మొదట్లో సూచించినట్లు సోవియట్, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ భారతప్రభుత్వాధిపతులు, ఐరాస ప్రధాన కార్యదర్శి కలిసి శిఖరాగ్రసమావేశం జరిపి, అందరూ శక్తివంచనలేకుండా కృషి చేసినట్లయితే ప్రస్తుత ప్రచ్ఛన్నయుద్ధాన్ని అంతమొందించేందుకూ, ప్రత్యక్షయుద్ధానికి అవకాశంలేకుండా చేసేందుకూ ఎంతో ఉపయోగపడేదనే మా దృఢవిశ్వాసం.

శిఖరాగ్రస్థాయిలో వెంటనే సమావేశం జరగడం పెద్దరాజ్యాలకు, చిన్నదేశాలకు కూడా శ్రేయస్కరం.

ప్రస్తుత భద్రతాసమితి స్వభావం

అమెరికావారు ఒత్తిడిఫలితంగా భద్రతాసమితి ప్రస్తుతం ప్రధానంగా అట్లాంటిక్, బాగ్దాద్, ఆగ్నేయాసియా సైనికకూటముల ప్రతినిధులతో కూడిన కమిటీగా మారిపోయింది. ఇందులో చైనాస్థానంలో చైనా ప్రజారిపబ్లిక్ ప్రతినిధి కాకుండా, "రాజకీయ కపటం" అయిన చాంగ్‌కైషేక్ ప్రతినిధి కూర్చొని ఉన్నాడు.

ఈ విధంగా భద్రతాసమితి ఇంచుమించు పూర్తిగా పక్షపాతం పట్టిన కోకిలగా తయారయింది. అమెరికా ప్రభుత్వాన్ని కాదని ఏలాంటి నిర్ణయమూ చేయలేని దుస్థితికి వచ్చింది. ప్రపంచశాంతికి దోహదం కూర్చగల నిర్ణయాలనుకూడా చేయలేని స్థితిలోఉంది.

చైనా ప్రజారిపబ్లిక్‌ని నిర్లక్ష్యం చేయడం శుద్ధ తెలివితక్కువతనం. అదిలేకుండా భద్రతా సమితిగానీ, ఐరాసగానీ శాంతి భద్రతలను చేకూర్చజాలవు.

లెబనాన్‌లో అమెరికా సేనలూ, జోర్డాన్‌లో బ్రిటిష్ సేనలూ దిగడం ప్రత్యక్ష దురాక్రమణే అని ప్రపంచంలో అన్ని దేశాలవారూ పరిగణిస్తున్నారు.

లెబనాన్‌పై ఏదో పరోక్ష దురాక్రమణ జరుగుతున్నదని అమెరిక్, బ్రిటిష్ దురాక్రమణదారులు చేసిన ఆరోపణలు అసత్యాలని, లెబనాన్‌లోని ఐరాస పరిశీలక దళం పంపిన రెండు నివేదికలే రుజువు చేస్తున్నాయి.

అలాంటప్పుడు, లెబనాన్‌పై పరోక్ష దురాక్రమణ జరిగిందని తన మట్టుకు తానే నిర్ణయం చేసుకొని, ఒక జడ్జీ పాత్రను, ఒక మధ్యవర్తి బాధ్యతను తనకు తానే సంక్రమింపజేసుకొనే హక్కు అమెరికా ప్రభుత్వానికేముంది? ఇది సోవియట్‌కు అర్థంకావడంలేదు.

పరోక్ష దురాక్రమణ అంటూ ఐసెన్‌హోవర్ చేసిన ప్రకటనలు నిరాధారాలు. పశ్చిమాసియాపై అమెరికా, బ్రిటనులు సాగించిన దురాక్రమణనుండి ప్రజల దృష్టిని మళ్ళించడమే ఈ ప్రకటనల అసలు ఉద్దేశం.

అమెరికా, తాను పెత్తనం చేస్తూన్న సైనిక కూటముల ప్రతినిధులు అధికసంఖ్యాకులుగా ఉన్న భద్రతాసమితిని తన స్వప్రయోజనాలు సాధించుకొనేందుకు ఒక సాధనంగా ఉపయోగించుకోజూస్తూంది.

ఇప్పటున్న పద్ధత్యంతో భద్రతాసమితి, పశ్చిమాసియాను గురించి వాస్తవిక నిర్ణయాలు చేయగల స్థితిలో లేదు.

సంఘర్షణ విస్తరించే ప్రమాదం తొలగిపోలేదు

పశ్చిమాసియాలోని సంఘర్షణ మరింత తీవ్రమై, విస్తరించే ప్రమాదం ఇంకా తొలగిపోలేదు. ఇరాక్ రిపబ్లిక్ భద్రతకూ, ఇతర అరబ్బు దేశాల భద్రతకూ హామీ ఇంకా లేదు.

లెబనాన్, జోర్డాన్‌లనుండి అమెరికా, బ్రిటిష్ దురాక్రమణ సేనలింకా వైదొలగలేదు. ఇంకా పరిస్థితి పైనిదేశాలను దింపుతూనే

(మిగతా 6 వ పేజీలో)

బ్రెజిల్‌లో డల్లెస్‌కి చుక్కెదురు

రియోడిజనిరో, ఆగస్టు 5

బ్రెజిల్ అధ్యక్షునితో సంభాషణలకోసం అమెరికా విదేశాంగ మంత్రి డల్లెస్ ఈవేళ బ్రెజిల్ రాజధాని రియోడిజనిరో వచ్చారు. ఆయన నిక్కడ రెండు రోజులున్నారు.

దక్షిణ అమెరికా దేశాల్లో అమెరికా ప్రభుత్వంపట్ల నేడున్న తీవ్ర వ్యతిరేకతను దృష్టిలోపెట్టుకొని బ్రెజిల్ ప్రభుత్వం విపరీతమైన పైనిక పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసింది. డల్లెస్, అతని పరివారమూ ఉన్న మోటారుకారులు, మెల్లగా వెళితే ఎవరైనా ఏమైనా చేస్తారేమో అన్న భయంవల్ల, కరవేగంతో పోనిచ్చారు.

అయినప్పటికీ, "డల్లెస్ వెనక్కిపో-అమెరికా వారికున్నది స్వప్రయోజనాలేగాని, స్నేహం కాదు"న్న నినాదాలూ, డల్లెస్‌పట్ల అసహ్యతా సూచకంగా పిల్లికూతలూ వినిపించకపోలేదు. ఇవే నినాదాలను చాలచోట్ల గోడల మీద కూడా రాశారు.

ఆంధ్రప్రదేశ్‌లో పంపకానికి వీలైనభూమి 32 లక్షలఎకరాలు

ఉన్నట్లు రెవెన్యూమంత్రి వెల్లడి: నూతన పంపక విధానం గురించి వివరణ

['విశాలాంధ్ర' విలేఖరి]

హైదరాబాద్, ఆగస్టు 6

ఆంధ్ర తెలంగాణాల్లో పంపకానికి పనికివచ్చే భూములు దాదాపు 32 లక్షల ఎకరాలవరకు ఉన్నవని రెవెన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు నేడు భూముల కేటాయింపు గురించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నూతన విధానాన్ని వివరిస్తూ అన్నారు.

కొత్తగా సవరించిన ఈ విధానాన్ని మంత్రి వివరిస్తూ ఆంధ్ర జిల్లాల్లో 12 లక్షల ఎకరాలు, తెలంగాణా ప్రాంతంలో 20 లక్షల 63 వేల ఎకరాలు భూమిలేని వారికి, పేదహరిజనులకు, వెనుకబడిన తరగతుల వారికి కేటాయించేందుకు అభ్యర్థనలుతుందని అన్నారు.

ఆంధ్ర జిల్లాలలో ఇంతకు ముందు సుమారు 8 లక్షల ఎకరాలను పంచిపెట్టామని రెవెన్యూ మంత్రి తెలిపారు. ఇందులో భూములేని పేదవారికి 2 లక్షల 78 వేల ఎకరాలు, రాజకీయ బాధితులకు 24 వేల ఎకరాలు, భూమిగల్గిన రైతాంగానికి 184 ఎకరాలు పంచబడిందన్నారు.

తెలంగాణాలో లభ్యమయ్యే 20 లక్షల 63 వేల ఎకరాల్లో వివిధ రకములైన పోరంబోకులు, అడవి భూములు వున్నాయని అన్నారు.

భూమికి గరిష్టపరిమితిపెట్టినతర్వాత అదనంగా లభ్యమయ్యే భూములూడా ఇందులో చేరేఉన్నదని అన్నారు.

ఈ భూములు కేటాయించడానికి ఎంతకాలంపట్టేదీచెప్పడానికి మంత్రి నిరాకరించారు. కౌలుదార్లకానూనాలు, భూముల ఏకీకరణ, సహకార వ్యవసాయం తదితర సంస్కరణలు అనులకు కాలనిర్ణయంకూడాచెప్ప నిరాకరించారు. ఈ అన్నిచర్యలూ కాలక్రమేణా తీసుకో వీలవుతుందన్నారు.

ఈభూములను కేటాయించడంలో గ్రామ ఉన్నతి అవసరాలకు అనగా పచ్చికబయళ్ళకు, అటవీకరికి, తదితరాలకోసం మిగిలిన భూమినే పంచుతామని అన్నారు. ప్రస్తుతం ఈ ప్రభుత్వ భూములలో ఆక్రమణదారులుగా ఉండి సాగుచేసుకుంటున్నవారు భూమిలేని పేదలైతే వారిని తొలగించబోమని, ఈలోగా పూర్తిపంపకం జాబితాలు తయారు చేస్తామనీ అన్నారు. ఒకవేళ వీరు నిషిద్ధజాబితాల క్రిందకు వచ్చే భూములలో ఉంటే వారు తొలగించబడతారని తెలిపారు.

నాలుగవ సోవియట్ స్పుత్నిక్ నిర్మాణం

మాస్కో, ఆగస్టు 5

సోవియట్ శాస్త్రజ్ఞులు అంతరిక్షంలోకి పంపడానికి నాలుగవ స్పుత్నిక్‌ను తయారు చేస్తున్నారు. ఇప్పటికే పంపిన స్పుత్నిక్‌లన్నిటికన్నా ఇది చాలా పెద్దదిగా ఉంటుందనీ, విశ్వాంతరాళాన్ని పరిశోధించగల ఒక నక్షత్రశాలలాగా ఉంటుందనీ సోవియట్ శాస్త్ర పరిశోధక బర్గ్లావలన తెలుస్తూంది.

విశ్వాంతరాళ రహస్యాలనూ, నక్షత్రాల మర్మాలను పరిశోధించడం ఈ నాలుగవ స్పుత్నిక్ ప్రయోజనకరంగా ఉంటుందట.

మూడవ సోవియట్ స్పుత్నిక్ బరువు సుమారు ఒకటిన్నరటన్నులన్న విషయం పాఠకులకు తెలిసినదే.

సర్వసభ్య సమావేశానికి ఐసెన్‌హోవర్ సమ్మతి

వాషింగ్టన్, ఆగస్టు 5

పశ్చిమాసియా సమస్యను గురించి చర్చించేందుకు ఐరాస సర్వసభ్య ప్రత్యేక సమావేశం జరపాలని కృశ్చేవ్ చేసిన ప్రతిపాదన తమకు పూర్తిగా సమ్మతమే అని అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ నేడొక ప్రకటన చేశారు.

ఇటీవల తమ మధ్య ఉత్తర ప్రత్యుత్తరాల్లో నలుగుతూన్న ఈ సమస్యను తిరిగి ఐరాస ఎదుట పెట్టడానికి సోవియట్ ప్రధాని అంగీకరించారని ఐసెన్‌హోవర్ కృశ్చేవ్ ప్రతిపాదనకు వ్యాఖ్యానం చేశారు. ఇందుకు తాను హర్షిస్తున్నానన్నారు.

ప్రభుత్వాధిపతుల స్థాయిలో భద్రతాసమితి సమావేశం జరపాలన్న ప్రతిపాదనను సోవియట్ నిరాకరించడం విచారకరమన్నారు.

సర్వసభ్య అత్యవసర సమావేశం జరిగితే ఐసెన్‌హోవర్ అందులో స్వయంగా పాల్గొనే అవకాశం లేకపోతేనేమి అధ్యక్ష కార్యాలయ ప్రతినిధి జేమ్స్ హాగర్టీ పత్రికా విలేఖరులకు తెలిపారు.

ఐక్య అరబ్బు రిపబ్లిక్‌పై లెబనాన్ ఫిర్యాదు సందర్భంలో ఐరాస సర్వసభ్య సమావేశం జరగాలని అమెరికా ఇదివరకే ఒక తీర్మానం పెట్టింది కాబట్టి, ఇప్పుడీ సమావేశం జరిగితే ఇది అమెరికా తీర్మానాన్ను సారమే జరగవలసి ఉంటుందనికూడా హాగర్టీ అన్నారు.

జూలై 18 వ తేదీన అమెరికా ప్రతిపాదించిన ఈ తీర్మానాన్ని అనుసరించి సర్వసభ్య ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ భద్రతాసమితి అధ్యక్షునికి అమెరికా శాశ్వత ప్రతినిధి హెన్రీ కాబట్‌లాడ్జ్ నేడొక అభ్యర్థనను అందజేశారు.

ప్రఖ్యాత కర్ణాటక సంగీత గాయకుని మృతి

తిరువిశాపల్లి, ఆగస్టు 6

ప్రఖ్యాత కర్ణాటక సంగీత గాయకుడు శ్రీ అలతూర్ వెంకటేశ అయ్యర్ ఆగస్టు 4 వ తేదీ రాత్రి తన స్వగృహంలో మరణించారు.

శాంతియుత పద్ధతులద్వారా తీవ్రమైన మార్పులు సాధ్యం

అంతర్యుద్ధ ప్రసక్తి లేనేలేదని కేరళపార్టీ కార్యదర్శి శ్రీ గోవిందన్ నాయర్ ప్రసంగం

తిరుచూర్, ఆగస్టు 5

అంతర్యుద్ధం రెచ్చగొట్టాలని కమ్యూనిస్టుపార్టీ ఏ మాత్రమూ వాంఛించటం లేదు. శాంతియుతమైన పద్ధతుల ద్వారా తీవ్రమైన మార్పులు తీసుకురావటం సాధ్యమని కమ్యూనిస్టుపార్టీ విశ్వసిస్తోంది అని కేరళ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ గోవిందనాయర్ నేడిక్కడ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ అన్నారు. ప్రతిపక్షాలవారు అంతర్యుద్ధానికి యత్నిస్తే రాజ్యాంగచట్టాన్ని ఉల్లంఘించిన వారవుతారని కూడా తెలియజేశారు.

భారత రాజ్యాంగచట్టం కొన్ని స్వేచ్ఛలను ప్రసాదించడంతో పాటు ప్రజల మీద అంతర్యుద్ధాన్ని రెచ్చగొట్టకుండా కొన్ని నిబంధనలను కూడా కలిగిఉన్నది అని శ్రీ నాయర్ అన్నారు.

అమృతసర్ మహానగర నిర్ణయాలకు తమపార్టీ కట్టుబడి ఉంటుందని ఉద్ఘాటిస్తూ శాంతియుత విధానాల ద్వారానే తీవ్రమైన అనేక మార్పులను తీసుకొని రావచ్చునని తాము విశ్వసించుకున్నట్లు తెలిపారు. ఒకానొక వేళ ప్రతిపక్షాలు అంతర్యుద్ధాన్ని రెచ్చగొట్టి దళచుకున్నప్పటికీ అధిక సంఖ్యాక ప్రజలతో డ్వాటు లేనిదే అడిసాధ్యం కాదని శ్రీ నాయర్ అన్నారు. "ప్రతిపక్షాలను నాశనం చేయడం మా విధానం కాదని మేము స్పష్టంగా చెప్పాము. ప్రజలలో ప్రజాస్వామ్య చైతన్యం ఇంతగా హెచ్చుగా ఉన్న పరిస్థితులల్లో అంతర్యుద్ధానికి ప్రజలతో డ్వాటు ఉంటుందని ఎవరూ భావించరు" అని అన్నారు.

కమ్యూనిస్టుపార్టీ, పార్టీ అనుచరులు చట్టాలకు అతీతులుగా ప్రవర్తిస్తున్నారన్న మాట కేవలం కట్టుకథ అని శ్రీ నాయర్ అన్నారు. నిజం చెప్పాలంటే చట్టాలకు అతీతులుగా ప్రవర్తిస్తున్నది వైస్తవ పతిగురువులు, ప్రతిపక్షాలవారే నని, వీరు ప్రజలను హింసాచర్యలకు పురిగొల్పుతున్నారనీ కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడిందిలగాయితు ప్రభుత్వంపై ప్రత్యక్ష చర్యలకు ఉసిగొల్పుతున్నారనీ అన్నారు. "ప్రభుత్వ భూముల అక్రమ ఆక్రమణలను వీరు ప్రోత్సహించారు. ఆత్మరక్షణ పేరుతో సాయుధులు కందని బాహాటంగా పిలుపులిచ్చారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పని స్థంభింపజేసేటట్లు పికెటింగులను, తదితర దౌర్జన్యపూరిత చర్యలను రెచ్చగొట్టారు. ఇవన్నీ ఏమిటజుపు చేస్తున్నాయి? కాంగ్రెస్ తదితర పార్టీలు రాష్ట్రంలో హింసాపూరితమైన శాసనోల్లంఘనోద్యమాన్ని ప్రారంభించాలని కోరుతున్నాయని స్పష్టం చేస్తున్నాయి" అని అన్నారు.

కేరళ పరిస్థితులపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ ప్రకటనను ప్రస్తావిస్తూ శ్రీ గోవిందన్ నాయర్ ఇలా అన్నారు:

కేరళ రాష్ట్రంలో కేంద్ర జోక్యం లేకుండా నేటట్లు చేయాలనే దురుద్దేశంతో వ్యాపక చింతనతో ఇక్కడ ఉన్నవారు టెలిగ్రాములు, ఉత్తరాలు పంపారు. కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ వీటిపైనే ఆధారపడక కమ్యూనిస్టులు చెప్పే సమాధానం ఏమిటో తెలుసుకొనే కన్నా వేగవంతమైనా ఆలోచించి ఉండవలసింది. శ్రీ సాదిక్ అలీ తన ప్రకటనలో పేర్కొన్న అన్ని ఘటనలలోను మొదటి దెబ్బ తీసింది కాంగ్రెస్‌వారే తప్ప కమ్యూనిస్టులు మాత్రం కాదు. ఇక ఉద్యోగులను బదిలీ చేసే విషయం - అది పూర్తిగా రాష్ట్రానికి సంబంధించిన సమస్య కనుక అందులో కాంగ్రెస్ కార్యదర్శి జోక్యం చేసుకోకుండా ఉండవలసింది" అన్నారు.

ఇప్పుడైనా కేరళలోని ప్రతిపక్షాలు తమ వైఖరిని విడనాడి రాష్ట్ర క్షేమాన్ని, సర్వతోముఖాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని అందుకనుగుణ్యంగా పనిచేయవలసిందిగా శ్రీ గోవిందన్ నాయర్ విజ్ఞప్తిచేశారు. రాష్ట్రపరిక్రమణాభివృద్ధికి కావలసిన పెట్టుబడి రాష్ట్రంలోకి వచ్చేవిధంగా తగు శాంతి వాతావరణం నెలకొల్పే బదులు ప్రతిపక్ష పార్టీలు అందుకు ప్రతికూలంగా దౌర్జన్యపూరితమైన ఆందోళనోద్యమాల్లో పాల్గొంటున్నాయి.

కేరళలో రేషన్ గుజ్జుఫార్టిఫైడ్ బిల్లా కంపెనీవారు నెలకొల్పడం ఇంచుమించు ఖాయమేనని, కాని వాతావరణం ఈ విధంగా అల్లకల్లోలంగా ఉంటే ఇక్కడ పరిశ్రమలు నెలకొల్పడానికి ఎవరూ ముందుకు రారని శ్రీ నాయర్ అన్నారు. కమ్యూనిస్టుపార్టీపట్ల గుడ్డి వ్యతిరేకతతో ఇటువంటి ఆందోళనలు చేసేవారు రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధిని భగ్నం చేస్తున్నారని అన్నారు.

ఇటీవల తిరుచూర్‌లో జరిగిన ఘటనలు చాలా దురదృష్టకరమైన పని శ్రీ నాయర్ అన్నారు. పరవూర్ పల్లి కాట్లాటలో అయిదుగురు మరణించిన ఘటనలను గురించి చెబుతూ తమపార్టీ అనుయాయులు చేసే ప్రతి పనీ సవ్యమైనదేనని చెప్పడానికి

(మిగతా 4 వ పేజీలో)

బౌద్ధ రాజ్యంగా బర్మా

రంగూన్, ఆగస్టు 5

బర్మాను బౌద్ధరాజ్యంగా రూపొందించడమే తన లక్ష్యంగా నిర్ణయించుకున్నానని ప్రధాని యూనూ నేడు తెలిపారు. ఇందుకు త్వరలో ఒక బిల్లును ప్రవేశపెడతా మన్నారు.

ఇటీవల జరిగిన బుద్ధజయంతి ఉత్సవాల సందర్భంలో తా నీవిషయాన్ని ప్రస్తావించానని ఆయన జ్ఞాపకం చేశారు.

దేశంలోని ఇతర మతాలవారి నాయకులనూ తదితరులనూ కలుసుకొని ఈ విషయమై సమాలోచనలు జరిపానని, తమ మతస్వాతంత్ర్యం సన్నగిలుతుందేమో అన్న భయాన్ని వారు వ్యక్తంచేసినప్పటికీ, కొన్నిరుచి పలహరించానని ఆయన తెలిపారు.

బర్మాను బౌద్ధరాజ్యంగా చేస్తూ తెచ్చే బిల్లులో ఇతర మతాలవారి స్వాతంత్ర్యానికీ, హక్కులకూ రక్షణ హామీలను పొందుపరచగలమన్నారు.

STOCK EXCHANGE and other futures markets are fairly active now a days. Wide fluctuations are expected before and after the Budget. Fortune-building opportunities are ahead and it is upto you to avail such opportunities.

Four things in life do not come back: Lost life, fled arrow, spoken word and missed opportunity. Successful persons are those who do not lose the opportunity that comes in their way but make the proper use of it which may bring a turning point in life. In order to increase capital you you must employ your funds profitably and there is no better place than futures markets which offer spectacular profits.

If, for any reason, you lack experience or cannot transact business with your own initiative then

TAKE ADVANTAGE OF OUR STOP-LOSS SCHEME

Here is the scheme

Total funds collected from members, each contributing not less than Rs. 500/-, are employed in purchase and sale of shares, Commodities and Bullion etc. and at the end of every month a statement of profit and loss is prepared. Out of the profits we take 25% and the balance is distributed, on pro-rata basis, among the members. The Scheme has already yielded over 130% profit during past 16 months.

HERE ARE YOUR ADVANTAGES

★ You get the advantage of our constant touch with the markets and pooled operations, securing maximum turnover of business with comparatively small investment.

★ Your risk is limited to the amount that you provide but profits are unlimited.

★ You get your share of profit without any anxiety or botheration of actual trading.

★ Lastly you can withdraw your credit balance at a short notice of one month.

With such advantages that it offers, this Scheme is worth trying by all investors as well as Speculators. Those who have incurred losses by doing business on their own accord may also try. There is every possibility that they may be able to turn their loss into profit.

This is an unique scheme and specially designed for small traders who cannot make up their mind about buying or selling. It carries only limited risk i.e. upto the amount contributed by you but the profits are unlimited. More and more people are joining this scheme every month and with the increasing funds, we are expanding the operations which, if successful, can bring in spectacular profits.

In case you are interested, do not lose time, ask for a copy of the prospectus, join this Scheme and enjoy the benefits of pooled operations with limited risk.

Write for full particulars

Sukhdayal Rajkumar (Private) Ltd.

P.O. Box 67 BOMBAY 1

పరీధావినామ సంవత్సరం
చాంద్రమాన
అధిక శ్రావణమాసం
బహుళ సప్తమి ఉ॥ 6-49
భరణి పూర్తి

విశాలాంధ్ర

గురువారం 7-8-58
శకమాన శ్రావణం 16-1880

పక్షపాత వైఖరి

సమాజాభివృద్ధి పథకాల నిర్వహణలో అన్ని పార్టీల సహకారం కావాలని కాంగ్రెసు నాయకులు, మంత్రులు పదే పదే ప్రసంగాలు చేస్తూ ఉంటారు. కాని ఆచరణలో అందుకు పూర్తి విరుద్ధంగా ప్రవర్తిస్తారు. ఇందుకు సరికొత్త ఉదాహరణ ఒకటి ఇటీవలనే వెల్లడైంది.

నల్లగొండజిల్లా భువనగిరి తాలూకాలో ఆంధ్ర ప్రభుత్వం బ్లాకు పంచాయితీ సమితిని ఏర్పరచింది. మొత్తం ఆ ప్రాంతంలో ఉన్న పంచాయితీలే పది. ఎదిమంది పంచాయితీ అధ్యక్షులు పోను మిగతా 50 స్థానాలకు ప్రభుత్వం కాంగ్రెసు పార్టీ సభ్యులను నామినేట్ చేసింది ప్రభుత్వం నామినేట్ చేసే వారిలో ఇద్దరు కమ్యూనిస్టుపార్టీ సభ్యులనుకూడా చేర్చవలసిందని జిల్లా కలెక్టరు సూచించినప్పటికీ, రాష్ట్ర ప్రణాళికాశాఖ మంత్రి తిరస్కరించినట్లు తెలుస్తున్నది.

భువనగిరి నియోజక వర్గం నుంచి శాసనసభకు ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ రావి నారాయణ రెడ్డిగారు ఎన్నికయ్యారు. కాని ఆ నియోజక వర్గంలో ఏర్పడిన బ్లాకు పంచాయితీ సమితిలో ఒక్క కమ్యూనిస్టు సభ్యుడు కూడా లేకుండా ప్రభుత్వం 'జాగ్రత్త' వహించింది. కాంగ్రెసు మంత్రి వర్గం ప్రజాస్వామ్యాన్ని ఎంత చక్కగా అమలు జరుపుతున్నదో ఇంతకంటే వేరే ఉదాహరణ ఏం కావాలి?

సమాజ వికాస పథకాలను సమర్థవంతంగా అమలు జరిపేందుకుగాను గ్రామ పరిపాలనను కూడా ఆ ప్రాతిపదికపైన పునర్నిర్మించాలని బల్వంతరాయ్ మెహతా కమిటీ సూచించింది. సమాజాభివృద్ధి పథకాల నిర్వహణలో అన్ని పార్టీల సహకారాన్ని ప్రభుత్వం తీసుకోవాలని కేంద్ర సమాజాభివృద్ధి పథకాల మంత్రి శ్రీ యస్. కె. డే. అనేక సందర్భాలలో హెచ్చరించారు.

ఆంధ్రలో బ్లాకు పంచాయితీ సమితులు గత జూలై 1వ తేదీన ఏర్పడ్డాయి. భారత దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే ముందుగా ఆంధ్ర ప్రభుత్వం బ్లాకు పంచాయితీ సమితుల నిర్మాణానికి పూనుకున్నదని, ఈ ప్రయోగం ఆంధ్రలో జయప్రదమైతే ఇతర రాష్ట్రాలకు కూడా మార్గదర్శక మౌతుందని ఆనాడు ప్రణాళికా మంత్రి శ్రీ బసవరాజు ఘనంగా చెప్పుకొన్నారు.

కాంగ్రెసు మంత్రుల ప్రసంగాలకు, ఆచరణకు ఎలాంటి సంబంధంలేదని, బ్లాకు పంచాయితీ సమితుల నిర్మాణం మరొక్కసారి రుజువుచేసింది.

అసలు పంచాయితీ సమితులు నిర్మాణంలో నామినేషన్ పద్ధతే వనికిరాదని ప్రతిపక్షాల వారంతా మొదటినుండి ఆందోళన చేస్తున్నారు. అలాంటిది ఎన్నికైన ప్రతి ఒక్క సభ్యునికి 5 గురు నామినేటెడ్ సభ్యులను కలిగిన, భువనగిరి బ్లాకు పంచాయితీ సమితి నిర్మాణం కాంగ్రెసు మాయ్క 'ప్రజాస్వామ్యానికి' మాత్రమే ప్రతిబింబం. ఈ 50 మందిలో ప్రతిపక్షాలకు రెండు స్థానాలు కూడా మంత్రి నిరాకరించటం, కాంగ్రెసు మంత్రి వర్గాన్ని ఆవహించిన సంకుచిత్వానికీ, పార్టీ స్వార్థానికీ తార్కాణం.

ఆంధ్రలో ఏర్పడిన ఇతర బ్లాకు పంచాయితీ సమితుల నిర్మాణంలో కూడా అధికారంలో ఉన్న కాంగ్రెసు పార్టీ ఈ విధమైన పక్షపాత వైఖరిని ప్రదర్శించినట్లు ఇదివరకే అనేక వార్తలు వచ్చాయి. భువనగిరి బ్లాకు పంచాయితీ సమితి ఉదాహరణ అందులో ఒకటి మాత్రమే.

ప్రజాసంస్థలను, తమ పార్టీ సభ్యులతో నింపివేసే, ఈ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా నిరసిస్తున్నాం, ఇలాంటి అన్యాయాలను, అవకతవకలను సరిచేయాలని ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ఆందోళన చేస్తారని విశ్వసిస్తున్నాం.

ఆగస్టు 17 న ప్రత్యక్షచర్య
ఉపాధ్యాయుల తీర్మానం

హైదరాబాద్, ఆగస్టు 4

రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయుల కోర్కెలను తక్షణమే తీర్చకపోయినట్లయితే ఆగస్టు 17 న జేడీల ప్రత్యక్షచర్యకు దిగవలసి వస్తుందని శ్రీ వి. సి. రాఘవాచారి అధ్యక్షతన నిన్న యిక్కడ సమావేశమైన ఆంధ్ర ప్రధాన ప్రభుత్వోపాధ్యాయసంఘ కేంద్ర కార్యాచరణ సమితి ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

1958 ఏప్రిల్ నెలలో ప్రత్యక్ష చర్యకు దిగుతామని ప్రకటించినప్పటినుండి నేటివరకు జరిగిన పరిణామాల్ని గూర్చి కార్యాచరణసమితి సమీక్షించింది.

1958 ఏప్రిల్‌లో రాష్ట్రపతి హోమ్, హైకోర్టు న్యాయ మంత్రుల జోక్యం ఫలితంగా సమ్మెవిరమణ జరిగింది ఆ తర్వాత రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉపాధ్యాయ ప్రతినిధులను కలుసుకుని మాట్లాడారు. చర్చలన్నీ తృప్తికరంగా వున్నాయి. అయితే యింతవరకూ ప్రభుత్వ నిర్ణయాన్ని గూర్చి రాష్ట్ర ప్రభుత్వం ఎట్టి వుత్తర్వులు జారీ చేయకపోవడంవల్ల అనవసర కాలయాపన జరిగిందని కార్యాచరణ సమితివారు విరుర్చిస్తున్నారు.

ప్రత్యక్ష చర్యకు పూనుకోవాలన్న కార్యాచరణసమితి నిర్ణయాన్ని ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘ కేంద్ర కార్యవర్గంవారు ఆమోదించారు. వాస్తవానికి మహాపతనం 1958 నవంబర్ లో హైద్రాబాదులో సే సరపడానికి నిర్ణయించారు.

ఆదోనిలో ట్రేడ్ యూనియన్ పాఠశాల

హైద్రాబాద్, ఆగస్టు 4

ఆగస్టు 16 నుండి 25 వరకు ఆదోనీలో రాయలసీమ, నెల్లూరుజిల్లాలకు సంబంధించిన కార్మిక పాఠశాల నిర్వహించబడుతుందని ఆంధ్ర ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ఎల్. నరసింహంగారు ఒక ప్రకటనలో తెలిపారు.

పైన పేర్కొన్న జిల్లాల్లోని కార్మికకార్యకర్తలను తప్పక పంపవలసిందిగా ఆ జిల్లాల్లోని ట్రేడ్ యూనియన్లన్నింటికీ విజ్ఞప్తి చేశారు. కార్మికప్రతినిధులు ఆగస్టు 15 నాటికి తమ పేరులు నమోదు చేయించుకోవాలని కోరుతున్నారు. భోజనపాకార్యార్థం ప్రతి విద్యార్థి 6 రూపాయలు చెల్లించుకోవాలి.

తులు నిర్మాణంలో నామినేషన్ పద్ధతే వనికిరాదని ప్రతిపక్షాల వారంతా మొదటినుండి ఆందోళన చేస్తున్నారు. అలాంటిది ఎన్నికైన ప్రతి ఒక్క సభ్యునికి 5 గురు నామినేటెడ్ సభ్యులను కలిగిన, భువనగిరి బ్లాకు పంచాయితీ సమితి నిర్మాణం కాంగ్రెసు మాయ్క 'ప్రజాస్వామ్యానికి' మాత్రమే ప్రతిబింబం. ఈ 50 మందిలో ప్రతిపక్షాలకు రెండు స్థానాలు కూడా మంత్రి నిరాకరించటం, కాంగ్రెసు మంత్రి వర్గాన్ని ఆవహించిన సంకుచిత్వానికీ, పార్టీ స్వార్థానికీ తార్కాణం.

ఆంధ్రలో ఏర్పడిన ఇతర బ్లాకు పంచాయితీ సమితుల నిర్మాణంలో కూడా అధికారంలో ఉన్న కాంగ్రెసు పార్టీ ఈ విధమైన పక్షపాత వైఖరిని ప్రదర్శించినట్లు ఇదివరకే అనేక వార్తలు వచ్చాయి. భువనగిరి బ్లాకు పంచాయితీ సమితి ఉదాహరణ అందులో ఒకటి మాత్రమే.

ప్రజాసంస్థలను, తమ పార్టీ సభ్యులతో నింపివేసే, ఈ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా నిరసిస్తున్నాం, ఇలాంటి అన్యాయాలను, అవకతవకలను సరిచేయాలని ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ఆందోళన చేస్తారని విశ్వసిస్తున్నాం.

ఉత్తరప్రదేశ్‌లో విద్యార్థుల పోరాట విరమణ

కార్యాచరణ సమితి నిర్ణయం

లక్నో, ఆగస్టు 5

ఆయుర్వేద కాలేజీ విద్యార్థుల కోర్కెలపట్ల పానుభూతిగా ఉత్తర ప్రదేశ్‌లో సాగించుతున్న విద్యార్థుల ఆందోళనను ఆపివేయడానికి విద్యార్థి సంఘ కార్యాచరణ సమితి నిర్ణయించింది.

14 రోజులుగా నిరాహార దీక్షను సాగించుతున్న వి. యస్. గార్, 11 రోజులుగా దీక్షను సాగిస్తున్న శ్రీరామనివాస్ ఇద్దరు విద్యార్థులు తమ దీక్షను నేటితో విరమించారు.

విద్యార్థుల ఆందోళన గురించి నేడు ఉత్తర ప్రదేశ్ విధాన సభలో చర్చించబడింది.

ఆగస్టు రెండవ తేదీన విద్యార్థుల ఊరేగింపుపైకి రగిలిన పోలీసు కాల్పులపై ప్రతిపక్షంవారు ప్రతిపాదించిన వాయిదా తీర్మానం 233-72 వోట్లతో వీగిపోయింది.

విద్యార్థుల ఆందోళనను ఆపివేస్తూ విద్యార్థి సంఘ కార్యాచరణ సమితి వారు చేసిన తీర్మానంలో యిలా వుంది:

ఆయుర్వేద కాలేజీలో చదువుతున్న మూడవసంవత్సరం విద్యార్థులను యమ్. బి. బి. యస్. కోర్సు మొదటి సంవత్సరంలో కేర్చుకోవడానికి ప్రభుత్వం అంగీకరించింది అనేవిధంగా కనుక్కు పరిమితిని కూడా మినహాయించడానికి వొప్పుకొన్నది. ఇంతకుముందే వారు రెండు సంవత్సరాల ఫీజును ఆయుర్వేద కాలేజీలో చెల్లించారుగాబట్టి, రెండు సంవత్సరాలకు ఫీజు చెల్లించ నవసరం లేదని ప్రభుత్వం అంగీకరించింది. అందువలన విద్యార్థుల ఆందోళనను ఆపివేయడానికీ, నిరాహారదీక్షను విరమించడానికీ కార్యాచరణ సమితి నిర్ణయించింది.

ఇది ఇలా ఉండగ ముఖ్య మంత్రి డాక్టర్ సంపూర్ణానంద్ పత్రికల వారితో మాట్లాడుతూ విద్యార్థి కార్యచరణ సమితి తీర్మానంలో పేర్కొన్న హామీలను ప్రభుత్వం యిచ్చే స్థితిలోలేదని తెలిపారు.

ప్రీమెడికల్ టెస్టులేకుండా యమ్. బి. బి. యస్. కోర్సులో విద్యార్థులను చేర్చుకొనే అధికారం ప్రభుత్వానికి లేదని ఆయన అన్నారు. అలాగే కనుక్కు పరిమితి సమస్యను త్రోసిపుచ్చడానికి వీలులేదన్నారు.

ఇవన్నీ యూనివర్సిటీవారు నిర్ణయించవలసిన విషయాలని ఆయన తెలియజేశారు.

హనుమంతరావు కమిటీ సిఫార్సులు లోకల్ బోర్డు కార్మికులకు వర్తించాలి

విజయవాడ, జూలై 6

హనుమంతరావు కమిటీ సిఫార్సులను స్థానికసంస్థల్లో పనిచేసే కార్మికులకు సైతం అమలుజరుపుతామని ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించలేదని, ఈ విషయంలో ప్రభుత్వం విస్పష్టమైన ప్రకటన చేసేవరకు స్థానిక సంస్థల కార్మికులు ఆందోళన చేయాలని ఆంధ్రరాష్ట్ర మునిసిపల్ అండ్ లోకల్ బోర్డు ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ రాజు నాగయ్య, శ్రీ బూరాడ సీతారామయ్యగారలు ప్రకటిస్తున్నారు.

వారు తమ ప్రకటనలో ఇలా వివరించారు:

ప్రస్తుతం మునిసిపాలిటీలలోను, పంచాయితీ బోర్డులలోను పనిచేయు కార్మికులకు మొత్తం అలవెన్సు, జీతం కలిపి రు 39/- నుండి రు 42/- ల వరకు మాత్రమే యిస్తున్నారు. కేరళ ప్రభుత్వం మునిసిపల్ కార్మికులకు కనీసజీతం రు 30/- లు యితర అలవెన్సులు రు 37/- లు కలిపి మొత్తం రు 67/- లు యిస్తున్నారు.

గత 16 సంవత్సరాలనుండి రాష్ట్ర మునిసిపల్ కార్మికులు తమ కనీస జీతం రు 30 లకు పెంచాలని తీవ్రంగా ఆందోళన సాగిస్తున్నారు. ఇప్పటికీ హనుమంతరావు కమిటీ సిఫార్సుల యీ ఆందోళనకు ప్రతిఫలంగా వచ్చాయి.

ఈ పరిస్థితులలో యిప్పటికయినా ప్రభుత్వం హనుమంతరావు కమిటీ కనీస జీతంమీద యిచ్చిన నిర్ణయాన్ని తక్షణమే అంగీకరించి స్థానిక సంస్థలలోని అయా డిపార్టుమెంటు పని వారికి యీ సిఫార్సులను అమలుజరపవలసిందిగా మా అధికారులను ఆదేశించవలసిందిగా కోరుతున్నాం.

హనుమంతరావు కమిటీ సిఫార్సులను స్థానికసంస్థల కార్మికులకుకూడా అమలుజరపాలని ప్రభుత్వ ప్రకటనలో లేదు. కనీసజీతం మునిసిపల్, పంచాయితీ కార్మికులకు పెంచేవరకు తీవ్రఆందోళనకు సిద్ధపడాలి. మునిసిపల్ కౌన్సిళ్ళలోను, పంచాయితీ బోర్డులలోను రు 26/ కనీస వేతనం వుండాలని తీర్మానాలు చేయించి ప్రభుత్వానికి పంపాలని అనుబంధ సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నాం.

దొర పొగాకు పండించడంలో శిక్షణ

మద్రాసు, ఆగస్టు 5

దొర పొగాకును పండించడం విషయంలో మేలు పద్ధతులను గురించి రాజమండ్రిలోని కేంద్ర పొగాకు పరిశోధనాలయంలో శిక్షణ నిస్తారు.

దొర పొగాకు పంటపై ఆసక్తికల వారంతా యీశిక్షణ పొందవచ్చును, పేరికి ప్రత్యక్ష పాఠాలు నిర్ధారిత పాఠాలుకూడా బోధిస్తారు. తెలుగు ఇంగ్లీషు భాషల్లో బోధన వుంటుంది. 1958 సెప్టెంబరు 1 వ తేదీనుంచి 1959 మార్చి 31 వ తేదీవరకూ ఈ తరగతులుంటాయి. శిక్షణ ఉచితంగానే ఇస్తారు. కాని అభ్యర్థులు తమ ఖర్చులను తాము భరించుకొనవలసి వుంటుంది.

వీరవల్లి గ్రామంలో కేంద్రమంత్రి శ్రీ యస్. కె. డే

పేరేరు, ఆగస్టు 5

ఆంధ్ర ప్రాంతంలోని సమాజ వికాసకేంద్రాలలో ప్రజాహితకార్యక్రమంలో మహిళలు కూడ పాల్గొంటున్నందుకు కేంద్ర సమాజాభివృద్ధి శాఖామంత్రి శ్రీ ఎస్. కె. డే హర్షం ప్రకటించారు.

నూజివీడు జాతీయ వికాస కేంద్రాన్ని సందర్శించడానికై శ్రీడే పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ బి. ఎస్. మూర్తి, రాష్ట్రపానాంగ్ శాఖా కార్యదర్శి శ్రీసి. నరసింహం, జిల్లాకలెక్టరు, శాసనసభ్యుడు శ్రీ యం. ఆర్. అప్పారావు మొదలగువారితో ఇక్కడికి వచ్చారు.

ఈ సందర్భంలో బ్లాక్ కౌన్సిల్ అధ్యక్షులు శ్రీ ఎల్. పి. కుటుంబరావు అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. పేరేరు పంచాయితీ అధ్యక్షులు సన్మానపత్రం చదివారు.

సదరు సన్మాన పత్రమునకు మంత్రి శ్రీ యస్. కె. డే సమాధానము చెప్పుతూ ప్రజలు సామూహిక ప్రణాళికా పనులయందు విరివిగా పాల్గొనాలనీ ఉద్యోగస్థులు ప్రజలను సమీకరించి ప్రతి పనియందును వారిని ఉత్సాహపరచి, వారితో సహకరించాలనీ హెచ్చరించారు. వీరవల్లి బ్లాక్ పకు సంరక్షణవారి పని ప్రదర్శనమును మంత్రి కొనియాడారు. వీరవల్లి గ్రామస్థులు శ్రీ పై. వెంకటసుబ్బయ్య కమ్యూనిటీహాలు నిర్మించుటకై భూమి ఇచ్చినందుకు, హాలు నిర్మాణానికై శ్రీ లంకా గోపాలకృష్ణారావు సుమారు రు 5000/- లు విరాళంగా ఇచ్చినందుకు మంత్రి కృతజ్ఞత తెల్పారు.

తదుపరి మహిళా సంక్షేమసంఘమును సందర్శించారు. అచ్చట ఉంగుటూరు వాస్తవ్యుడు శ్రీ జి ఏసుదాసు డప్పు వాయించారు. అనంతరం గ్రామస్థులు విందు ఏర్పాటుచేశారు.

ఉత్తర ప్రదేశ్‌లో భారీ వర్షాలు

లక్నో, ఆగస్టు 5

ఉత్తరప్రదేశ్‌లో భారీ వర్షాలు పడటంవలన అనేకచోట్ల రోడ్లకు గండ్లు పడినట్లు రాష్ట్రప్రభుత్వానికి సమాచారం చేరింది.

ఆగ్రా-ఎటావా-ఫతేపూర్ రోడ్డు ఆగ్రాకు 37 మైళ్ళ దూరంలో 2 మైళ్ళ రోడ్డు పూర్తిగా నీట మునిగింది. ఇలాగే రాష్ట్రంలో అనేక రోడ్లు మునిగిపోయినట్లూ, కొన్నింటికి పెద్దపెద్ద గండ్లు పడినట్లు వార్తలు చేరాయి.

రష్యాలో ప్లాస్టిక్ భవనాలు

మాస్కో, ఆగస్టు 1

సోవియట్ రష్యాలో ప్లాస్టిక్‌తో మూడంతస్తుల మేడ కట్టడానికి ఇంజనీర్లు ప్లాన్లువేస్తున్నారు. ఈ మేడ 48 టన్నుల బరువుమాత్రమే వుంటుందట.

దీన్ని "ఉక్కు గా" అనే దాంతో కడతారు. ఉక్కులాగానే గట్టిగావుంటుంది. కానిబరువుమాత్రం అయిదారింతలతక్కువగావుంటుంది.

ఈ ఉక్కు గాజుతో మార్చు లాంటివే మోటారు బోట్లు, కారులకు బాడీలు, కుర్చీలు, బెంచీలు వగైరాలు తయారు చేయవచ్చు.

గోడలు, పైకప్పు, పైపులు, స్నానపు తొట్లు, కిటికీలు వగైరాలన్నీకూడా ఉక్కు గాజుతో నే తయారుచేస్తారు.

ప్రస్తుతం బ్రిస్టాల్ కెడ్రియన్ ఫౌండ్రీ కాంక్రీట్‌తో ఇళ్ళు కడుతున్నట్టుగానే, ఇకముందు ప్లాస్టిక్ వస్తువులతో ఇళ్ళు కట్టడమనేది మామూలయిపోతుందంటున్నారు.

చైనాలో ప్లాస్టిక్ పడవలు

పెకింగ్, ఆగస్టు 1

గాజుపిండితోనూ, ప్లాస్టిక్‌తోనూ తయారుచేసిన రెండు పడవలను పెకింగ్‌లోని పిల్లల మ్యూజియంకు బహూకరించారు.

జేగురురంగుతో చూడ ముచ్చటగా వున్న యీ పడవల్లో నలుగురైదుగురు కూర్చోవచ్చు. కొత్త్యా పడవలకంటే ఇవి తేలికగా వున్నాయి. నీళ్లలో మునగవు.

అన్ని రాష్ట్రాలకు వర్తించే ఆదర్శమైన పంచాయితీ చట్టం
కమ్యూనిటీ డెవలెప్‌మెంటు మంత్రిత్వశాఖ తయారుచేస్తున్నదట

న్యూఢిల్లీ, ఆగస్టు 5

ఆదర్శప్రాయమైన ఒక పంచాయితీ చట్టాన్ని కేంద్ర కమ్యూనిటీ డెవలప్‌మెంటు మంత్రిత్వశాఖవారు తయారుచేస్తున్నారు. అన్ని రాష్ట్రాల్లోనూ ఒకే రకమైన పంచాయితీ చట్టాన్ని అమలు జరపాలనే దృష్టితోనే వారు యీ నమూనా చట్టాన్ని రూపొందించుతున్నట్లు తెలుస్తోంది.

వచ్చే నెలలో శ్రీనగర్‌లో కేంద్ర ఆరోగ్యమంత్రిత్వ శాఖవారు స్థానిక స్వపరిపాలనా సమావేశాన్ని ఏర్పాటు చేయబోతున్నారు. ఈ సమావేశంలో యీ చట్టాన్ని గురించి చర్చించగలరని తెలుస్తోంది.

కాగజ్‌నగర్‌లో జాతీయ ట్రేడ్ యూనియన్ వారి దౌర్జన్యాలు

హైదరాబాద్, ఆగస్టు 5

ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మద్దూం మొహిద్దీన్ ఈ విధంగా ప్రకటిస్తున్నారు.

"కాగజ్‌నగర్‌లోని సర్‌సిల్కు ఫ్యాక్టరీ కార్మిక సంఘం నుండి నిన్న నాకు ఈ విధంగా ఒక టెలిగ్రాము అందింది.

జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ గూండాలు సర్‌సిల్కు కార్మికుడు శ్రీ వెంకటేశ్వర్లుపై దౌర్జన్యం చేశారు. అతని పరిస్థితి ప్రమాదకరంగా వుంది. ఇది విడిగా జరిగిన సంఘటనకాదు. హోంశాఖ మంత్రికి, పోలీసు ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు రిపోర్టుచేసినా ఇంతవరకు ఎట్టిచర్యలు తీసుకోలేదు."

కాగజ్‌నగర్‌లో ఐ. ఎన్. టి. యు. సి. జరుపుతున్న ఈ దాడులను రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తోంది. ముఖ్యమంత్రి తక్షణంతంపై వెంటనే తగుచర్య తీసుకోవాలనీ అక్కడ సాధారణ పరిస్థితులు నెలకొల్పాలనీ కోరుతున్నాను.

సూతన ఇరాక్ రిపబ్లిక్ బాగ్దాద్ దైనిక కూటమి నుండి వైదొలగుతూ దానికి ఆధారాన్ని వెలిబుచ్చుతూ కార్మిక జాతీయ మహాసభ ఒక తీర్మానం చేసింది.

బర్మా విదేశాంగ విధానం మారలేదని యూ నూ

రంగూన్, ఆగస్టు 4

బర్మా విదేశాంగ విధానంగురించి ప్రధాని యూ నూను విలేఖరులు కొన్ని ప్రశ్నలడిగారు.

అమెరికానుండి ఇటీవల కొన్ని ఆయుధాలు కొనడాన్ని ఉదహరించి, బర్మా విదేశాంగ విధానం లో ఏమైనా మార్పు వచ్చిందా అని అడిగారు.

అటువంటి మార్పు ఏమీ లేదనీ, అంతరంగిక అవసరాలకు కావలసిన చిన్న చిన్న ఆయుధాలను మాత్రమే వారి వద్దకొన్నామని ఆయన తెలిపారు.

ఆయుధ సప్లయినిగురించి సోవియట్, జెకోస్లోవేకియా తదితర కమ్యూనిస్టు దేశాలతోకూడా సంప్రతింపులు జరుగుతున్నాయన్నారు. అవి ఇంకా పూర్తికాలేదన్నారు.

షహాబ్ ప్రకటనకు తిరుగుబాటు నాయకుని హర్షం

బీరుట్, ఆగస్టు 5

లెబనాన్ నుండి అమెరికా అక్రమణ సేనల ఉపసంహరణను సాధించడం జాతీయ లక్ష్యాలలో ప్రధానమని కొత్త అధ్యక్షుడు జనరల్ ఫౌద్ షహాబ్ చేసిన ప్రకటనకు బీరుట్‌లోని తిరుగుబాటుదారుల నాయకుడు సాయబ్ సలామ్ చాలా సంతోషం ప్రకటించారు.

నిజాయితీగల మంత్రివర్గం త్వరలోనే ఏర్పడగలదనీ, మామూలు పరిస్థితులు తిరిగి నెలకొనడానికి కనీదారితీయగలదని ఆశిస్తున్నానని సలామ్ అన్నారు.

షహాబ్ కొత్త అధ్యక్షుడుగా ఎన్నికయిన వాటికుండి దేశమంతటా తిరుగుబాటుదారులు యుద్ధవిరమణను అమలుజరుపుతున్నారు.

పామిసోల్ ప్రధాని గానగల ప్రస్తుత లెబనాన్ మంత్రివర్గం మరి రెండు మూడు రోజుల్లో రాజీనామా ఇవ్వగలదని తెలుస్తోంది. మంత్రివర్గ సమావేశం నిన్న జరిగింది. ఆ సమావేశానంతరం ఈ వార్త తెలుపబడింది.

అమెరికాలో కమ్యూనిస్టులపై శిక్షలు మాఫీ

వాషింగ్టన్, ఆగస్టు 5

అమెరికాలో అనుసరిస్తున్న కమ్యూనిస్టు నాయకులపై 1956 లో విధించిన శిక్షలను అప్పీలు కోర్టువారు రేపు మాఫీ చేశారు.

అమెరికాలో ప్రభుత్వాన్ని బలప్రయోగంతో కూలదోయాలని బోధించడానికి కుట్ర పన్నుతున్నారనే నేరం ఆరోపించి 1956 లో వీరికి ఏడాది మొదలుకొని అయిదేళ్ళవరకు శిక్షలు విధించారు.

ఇటువంటిది వీరుచేసినట్లు రుజువు కాలేదని అప్పీలు కోర్టు ముగ్గురు జడ్జీలు తీర్పుచెప్పి, ఈ శిక్షలను రద్దు చేశారు.

కేంద్ర ఇరిగేషన్ మంత్రి రాజ్యసభకు ఎన్నిక

లక్నో, ఆగస్టు 6

కేంద్ర ఇరిగేషన్, విద్యుత్ శాఖామంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీమ్ రాజ్యసభకు పోటీలేకుండా ఎన్నికయ్యారు.

శ్రీ అర్జునరాయ శాస్త్రి ఉత్తర ప్రదేశ్ విధాన పరిషత్తుకు ఎన్నికలో జరగటంవలన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా యిచ్చారు. ఆ భాగీ స్థానంలో శ్రీ మహమ్మద్ ఇబ్రహీమ్ ఎన్నికయ్యారు.

రాచరికం కావాలంటు శ్రీ రామస్వామినాయకర్ సరికొత్త నినాదం

తిరుచినాపల్లి, ఆగస్టు 6

ద్రవిడకజగం నాయకుడు శ్రీ ఇ. వి. రామస్వామినాయకర్ పెరియకుడోన బహిరంగసభలో మాట్లాడుతూ దేశంలోని నేటి పరిపాలనా వ్యవస్థ స్థానే "రాచరికాన్ని" ప్రవేశపెట్టాలనే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

ఇదివరకున్న సంస్థానాధిపతులను, జమీందారులను, జాగీర్దారులను కాంగ్రెసు రద్దు చేయడం అక్రమమన్నారు. దేశ పరిపాలనకు కాంగ్రెసు పనికిరాదని శ్రీ నాయకర్ అన్నారు.

కొందరు భారతీయ నాయకులపట్ల రష్యాలో అంచనా
గతంలోని పొరపాట్లను సరిచేస్తున్నట్లు క్రుశ్చేవ్

లండన్, ఆగస్టు 5

సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ నిన్న కొంతమంది భారతీయ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, భారత దేశంతో మైత్రిని మరింత బలపరచుకోవాలని సోవియటుప్రభుత్వం గాఢాభిలాషను వెల్లడించాడు. ఆ సందర్భంలోనే ఆయన ఈ దిగువ విషయాన్ని తెలియజేశారని 'టాస్' వార్తాసంస్థ తెలుపుతూంది.

గతంలో సోవియట్ రచయితలు వ్రాసిన కొన్ని పుస్తకాల్లో భారతీయ నాయకులనుగురించి పొరపాటు అభిప్రాయాలను వ్యక్తం చేశారు. దీని నిప్పుడు సరిచేయడానికి ప్రయత్నిస్తున్నాము.

తమ దేశంలో మహాపురుషులుగా ఉండి, బలమైన శాసనిత్వంనుండి భారతదేశాన్ని విముక్తం చేయడానికి ఎంతగానో పాటుపడిన వారి సేవను గుర్తించే దృష్టితోనే మేమీ పొరపాట్లను సరిదిద్దుకొంటున్నాం.

గణనీయమైన వారి కృషికి మేము బహుమతి లభిస్తున్నాము.

భారతదేశంతోనూ ప్రాచ్య దేశాలతోనూ మైత్రి నెలకొల్పడానికి సోవియట్ పాలకులు చాలా ఆసక్తిని కనబరుస్తున్నారు. ఆ దేశాలతో మా దేశపు సాంస్కృతిక సంబంధాలు బాగా విస్తృతం కావడం కోసం, తూర్పుదేశాల పెద్దవారు నాతోటి ఎక్కువగా మాదేశంలో ఉండాలనేదే మా అభిలాష.

(ఈ నోట్టికి సంబంధించిన కొన్ని విషయాలను ఇదివరకే ప్రచురించాము—సం.)

ఇరాక్ రిపబ్లిక్‌కి ఐరాస గుర్తింపు

న్యూయార్క్, ఆగస్టు 5

ఇరాక్ రిపబ్లిక్ ప్రభుత్వం తన ప్రతినిధిగా ఐరాసకు పంపిన హాషీమ్ జవాద్ యోగ్యతాపత్రాలను ఐరాస ప్రధాన కార్యదర్శి హామర్‌షోల్డ్ నేడు ఆమోదించారు. ఇరాక్ రిపబ్లిక్ శాశ్వత ప్రతినిధిగా ఆయనను స్వీకరించారు.

కాశ్మీరులో ఆహార క్లిష్టపరిస్థితి
ప్రధాని బక్షీకి సాదిక్ మెమొరాండం

శ్రీనగర్, ఆగస్టు 5

కాశ్మీరులో ఆహారపరిస్థితి క్లిష్టంగా వున్నదనీ, ఆకలి చావులు అధికం అవుతున్నాయనీ, ఆహార రేషనింగ్ విషయంలో రాజకీయ వివక్షతను ప్రదర్శించుతున్నారనీ విమర్శించుతూ కాశ్మీరు ప్రజాతంత్ర జాతీయ సమితి అధ్యక్షుడు శ్రీ జి. యమ్. సాదిక్ ప్రధాని బక్షికి ఒక మెమొరాండం సమర్పించారు.

ఈ మెమొరాండం బక్షి సమాధానం చెపుతూ ఆహార క్లిష్టపరిస్థితి పార్టీ రాజకీయాలకోసం సాదిక్ ఉపయోగించుకొంటున్నారని ఆరోపించారు.

ఉభయులకూ మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలు రేడియో పత్రికలకు విడుదల చేయబడినాయి.

కేరళకు విదేశీ ద్రవ్య మారకం
కేంద్రఆర్థికమంత్రి నిరాకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 8

కేరళ పబ్లిక్‌వర్క్స్, సమాచార శాఖ మంత్రి ఇటీవల ఢిల్లీలో ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయిని కలుసుకున్నారు. కేరళలో సీసపు పాతపాసి కర్మాగార నిర్మాణానికి ఉక్కు కావలసి వున్నదనీ, అందులోనం విదేశీ ద్రవ్యమారకం కావాలని కోరారు.

కేరళలో నిర్మించే ఈ ఫ్యాక్టరీలోనం ఉక్కును దిగుమతి చేసుకోవడానికి విదేశీమారక ద్రవ్యాన్ని విడుదల చేయడానికి శ్రీమొరార్జీదేశాయి నిరాకరించారు. (వి. పి. వి)

అస్సాంలో కలిగిన హరిజనులను గతర్నర్లుగానూ, రాయబారులుగానూ నియమించవలసిందిగా కోరుతూ తమిళ్ నాడు నిమ్న జాతుల మహాసభవారు కోరారు.

జామ్‌నగర్ కాలేజీ విద్యార్థు లందరిచే నిరాహారదీక్ష

రాజకోట, ఆగస్టు 5

జామ్‌నగర్‌లోని గులాబ్‌కోర్బీ ఆయుర్వేదకాలేజీలోని 87మంది విద్యార్థులూ గత ఆదివారంనుండి నిరాహార దీక్షను సాగించుతున్నారు.

వీరిలో నలుగురి ఆరోగ్య పరిస్థితి విషమించినందున వారిని నిన్న ఆసుపత్రిలో చేర్చారు. మరొక యిద్దరిని గతరాత్రి ఆసుపత్రిలో చేర్చారు.

17 మంది విద్యార్థినులను తమ హాస్టల్ గదుల్లోనుండి నిర్బంధంగా తొలగించి, ఆ గదులను ఆసుపత్రికి యిచ్చివేసినందుకు నిరసనగా వారు మొదట విరమణ దీక్షను ప్రారంభించారు. ఆ తరువాత వారికి పానుభూతిగా కాలేజీలోని తతిమ్మా విద్యార్థులంతా నిరాహారదీక్షను ప్రారంభించారు.

నిర్బంధంగా హాస్టల్ గదులనుండి తొలగించబడిన విద్యార్థినులకు కేరళ చోట తమతి కల్పిస్తామని కాలేజీ

లలిత కళానికేతన్ నాటక పోటీలు

రాజమండ్రి, ఆగస్టు 4

లలితకళా నికేతన్ ఆధ్వర్యాన ఈ సంవత్సరం అక్టోబరు ఒకటవతేదీ నుండి తృతీయ నాటక నాటికపోటీలు నిర్వహించాలని వీటితోపాటు అన్ని సమాజాలు ఒకే నాటికతో పోటీ చేయడానికి కనువుగ ప్రత్యేక నాటిక పోటీనూడా నిర్వహించాలని నిర్ణయింపబడింది. వీటిలో పాల్గొనగోరే సమాజాలు తమ దరఖాస్తులను ఆగస్టు 21 తేదీలోగా "లలితకళా నికేతన్, రాజమండ్రి"కి పంపవలసి వుంటుంది. కార్యాలయ దరఖాస్తు ఫారాలు, వివరాలు కార్యదర్శికి వ్రాసి పొందవచ్చు.

బజారు ధరలు

విజయవాడ, ఆగస్టు 6

(మధ్యాహ్నం గం॥ 1 వరకు)

మేలిమి : పట్టా	107	4 0
మూస	107	4 0
నగరము	73	4 0
వెండి : 100 తులములు	181	0 0
తులము	1	18 6

ధాన్యం ధరలు

24 నెంబరు కొత్తది	28	0 0
వంకాయన్నాలు	26	8 0
12 నెంబరు	26	0 0
అక్కర్లు	25	8 0
తనుము	25	8 0
కొణామణి	25	0 0

బియ్యం ధరలు

24 నెంబరు (కొత్తది)	రు. 69	0 0
వంకాయన్నాలు	62	0 0
12 నెంబరు	60	8 0
అక్కర్లు	59	0 0
తనుము	58	8 0
కొణామణి	58	8 0

అవరాల ధరలు

ఉసుములు 340 పౌ॥	50	8 0
రంధులు	47	0 0
కట్టెపెసలు (మూగాడి)	64	0 0
కట్టెపెసలు 280 పౌ॥	62	0 0
కందులు (పేరాలి)	49	0 0
,, (పంగాలు)	42	0 0
పనియాలు (90పౌనులు)	24	8 0
ఉలవలు	44	0 0
ఆముదాలు	46	0 0
తంబళాగ (ఉయ్యూరు)	104	8 0
కొబ్బరిబూడి దళ్ళా	39	0 0
పల్లాలి రుసుము	11/-	16/-
నెల్లం ,,	3-12-0	5 8 0
బియ్యి ,,	16 8-0	19 8 0
నీరుల్లి	2-4-0	2 6 0
తంతవుడు ,,	4-12-0	6 8 0
నువ్వులపూవు ,,		33 0 0
కేసరకస్తూరి 177 పౌ॥ జడ్డుతుమేడు	58	0 0
కోవాడ	59	0 0
మూడు మణులు	17	11 0
,, కేసి 160 పౌనులు	20	2 0
తవుడు 11/-	11	8 0
కొబ్బరిబొగ్గులు 1000 పౌ॥	181	0 0
నంచులు 100	101	0 0
డిటో పొర్వర్డు	95	0 0
తవుడు మొదటిపట్టు	11	0 0
రెండవపట్టు	11	8 0

వల్లిన్‌వర్క్సులాళ - ఆంధ్రప్రదేశ్

నోటీసు

1. ఈ క్రింద ఉదహరించిన పనికి గాను సీలుచేసిన టెండర్లు జాగాగ్రస్తుల పాకర్ తదితరులచే సర్కిల్ సూపరింటెండింగు ఇంజనీరు వారికి - హిల్‌కాలనీ విజయపురి నార్తులో - వారి ఆఫీసునందు 26-8-58 పాయంత్రం 4 గం॥ లకు తీసుకొనబడును.

2. టెండరు ఫారములు ఖరీదు అమ్మకంపన్నుతోసహా రు 16-82, పదహారు రూపాయల ముప్పదిరెండు నయాపైసలు.

3. టెండరు ఫారములకు దరఖాస్తు తి 18-8-1958 లోగా పంపవలయును.

4. టెండరు ఫారములు 20-8-58 తర్వాత యివ్వబడును.

5. కంట్రాక్టు ఫారము లభ్యమగు.

6. టెండరు ఫారముల ఖరీదు పే ఆండ్ అకౌంట్సు ఆఫీసరు, నం. 3, విజయపురి నార్తువారి చేత చెల్లించి డ్రాఫ్ట్ టెండరు ఫారముల దరఖాస్తులో జతపరచి పంపవలయును.

వర్క్ నెం. 1, పనిపేరు మాచర్ల బి. డబ్ల్యు డి. కాలనీలో అదనపు ఫర్నిచరుతో కిట్టుట. బయానా ధరావతు డిపాజిటు రు 4870. సెక్యూరిటీ డిపాజిటు రు 4800. కాలపరిమితి 4 మాసములు.

(సం.) యం. ఎ. గఫూర్, సూపరింటెండింగ్ ఇంజనీరు, నాగార్జునసాగర్, రైట్ కెనాల్స్.

విద్యారంగంలో తక్షణం పరిష్కరించవలసిన సమస్యలు

హైస్కూళ్లలో విద్యార్థుల విద్యాస్థాయి తగ్గుదలను పరిశీలించడానికి ఆంధ్ర ప్రభుత్వం ఒక కమిటీని వేయనున్నట్లు విద్యాశాఖామాత్యులు చేసిన ప్రకటనను ఉపాధ్యాయులు హర్షిస్తున్నారు. ఈ కమిటీలో ఉపాధ్యాయులు లేకపోవటం చాల అవసరం. ఒక పుస్తకం క్రిందట యిటువంటిదే ఒక కమిటీని ప్రత్యేకంగా కోస్తాంధ్రాలకు అప్పటి మద్రాసు ప్రభుత్వం నియమించినకాని దాని సిఫార్సులను మాత్రం బుట్టదాఖలు చేసింది. ప్రస్తుతం అటువంటిది జరగదనే ఆశిద్దాం.

అయితే విచారించవలసిన విషయమేమంటే విద్యాస్థాయితగ్గ బాధ్యత విద్యాశాఖాధికారులు తీసుకోవటం లేదు. తరగతిలో 55 మంది వరకు విద్యార్థులను చేర్చుకోవచ్చునని నియమం దీనికి ప్రత్యక్షతార్కాణం. నేను, శ్రీ సింగరాజు రామకృష్ణయ్యగారు విద్యాశాఖాధికారులను హైదరాబాదులో కలిసినప్పుడు వారు చెప్పినదేమిటంటే సాధారణంగా ప్రతి సెక్షనులోను 45 మందినే చేర్చుకోవాలనీ, ఎవరుపైనా రెండవ సెక్షనుకు పాకకుండానికి అవకాశం లేనప్పుడు విద్యార్థులను ఆ పాఠశాలలో చేర్చుకోమని చెప్పకుండా ఉన్న ఒక సెక్షనులోనే 55 మంది వరకు అవకాశాన్నిబట్టి చేర్చుకోవాలని తమ అభిప్రాయమన్నారు. అలా అయితే, మరొక సర్క్యులర్ పంపమన్నాం. గాని ఇంతవరకు అది స్కూళ్ళకురాలేదు.

పైగా 55 సంఖ్య దాటితే అనగా 56 మంది విద్యార్థులుంటే రెండవ సెక్షను తప్పకుండా చేయాలనే విధానాన్ని ప్రభుత్వం ప్రకటించలేదు. 60 లేక 65 మంది పైగా వుంటేనే 2వ సెక్షను చేస్తున్నారు. దీని ఫలితంగా సెక్షన్ తగ్గడం, ఫలితంగా రిట్రెంచిమెంటు జరుగుతున్నది. కనుక విద్యార్థుల స్థాయి పెంచవలసిన్నట్లయితే ప్రతి తరగతిలోను కనీసం నిర్ణయించినట్లయితే 45 మందిని చేర్చుకోవటానికి పరిమితం చేసి, 46 మందికి పైగా విద్యార్థులుంటే రెండు సెక్షన్లు చేయాలనే సూత్రాన్ని వెంటనే ప్రభుత్వం అమలుజరపాలని కోరుతున్నాను.

ఇదే విధంగా అర్థిక పొదుపు పేరుతో, ప్రతి తరగతికొక ఉపాధ్యాయుని నియమించాలని ఉన్న యమ్. ఇ. ఆర్. 17 ను - అమలు జరుపుట లేదు. అక్కడ రూల్‌లో ప్రతి తరగతి ఉపాధ్యాయునికి వారానికి కనీసం 18 గంటలు వుండాలి అన్నదాన్ని తర్కంలోకితీసి, గరిష్ట పని గంటలెన్ని అయినా వుండవచ్చునని సెపంతో కొన్నిచోట్ల తరగతి ఉపాధ్యాయునికి వారానికి 21 గంటలదాకా బోధన పనిని అప్పజెప్పి, తరగతి ఉపాధ్యాయుల సంఖ్య తగ్గించివేస్తున్నారు. ఉపాధ్యాయునికి అధిక శ్రమయిస్తే విద్యాస్థాయి మరింత తగ్గిపోతుంది. కనుక తరగతి ఉపాధ్యాయునికి వారానికి బోధన పని గంటలు 18 అనేది కనీసంగానాక గరిష్టంగానే నిర్ణయించాలి. ఒక్కొక్క పాఠ్య ప్రతి తరగతి ఉపాధ్యాయునికి 18 గంటలు పనిచేసిపోయినపుడు, పని గంటలకు మినహాయింపు యిచ్చి-ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు అనే సూత్రాన్నే పాటించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

రుసుల పెంపుదల

జూన్ నెలనుండి ఉపాధ్యాయుల కిస్తామన్న రుసుములను గూర్చిన ఆజ్ఞను పంపిణీచేయుటకు ప్రభుత్వానికి అభినందనములు. కాని ఈ అయిదు రూపాయల పెంపుదలవల్ల కనుపుధాన్యము, ప్రావిడెంటుఫండు, పెన్షను వగైరాలలో దామాషాగా పెంపుదల రాకూడదు అన్న సూత్రాన్ని రద్దుచేయాలని కోరుతున్నాను.

అలాగే అడిషనల్ పెంపుదల రు 7 లను పైవేటు మేనేజిమెంటు క్రిందగల హైస్కూళ్లలో ఉపాధ్యాయులకు, అన్ని హైస్కూళ్లలో సాయంత్రం కాపలాపనివారికి, తోటమాలీలకు వర్తింపచేస్తూ ఆజ్ఞనివ్వాలని మనవి.

తెలుగు, హిందీ భాషాబోధకులకు మాత్రం చిన్నచూపులేకుండా అనిపిస్తున్నది. స్కూల్ స్థాయిలో తరగతిలున్న ప్రతి హైస్కూలుకు యల్. టి. స్కేలు మీద ఒక తెలుగు పండితుడు, ఒక హిందీ పండితుడు ఉండాలనేది వారి కనీసకోర్కె. కాబట్టి ఈ సౌకర్యం తెలుగు పండితులకున్నా ఈ సంవత్సరం అట్టి పండితులకు 4, 5, 6 ఫారాలలో మొత్తం వారానికి 18 గంటల పనివుంటేనే యల్. టి. స్కేలివ్వాలనే మరను పెట్టినారు. ఇది చాల అన్యాయం. తెలుగు, హిందీ భాషలను ప్రోత్సహించాలని సంకల్పించిన ప్రభుత్వం కొంత ఉదారంగా ఈ సమస్యను పరిశీలించి స్కూల్ స్థాయిలో ఉన్న ప్రతిహైస్కూలుకు యల్. టి. స్కేలు మీద తెలుగు, హిందీ పండితులను నియమించుటకు వీలుగా ఆజ్ఞను మార్చాలని కోరుతున్నాను.

ప్రతిపాఠశాలకు స్కూలులోను 250 మంది పైగా విద్యార్థులుంటే రెండవ డ్రిల్లుమాస్టరును నియమించాలని ఎన్నో రోజులనుండి కోరుతున్నాం. ముఖ్యంగా ఈ రెండవ డ్రిల్లుమాస్టరు శ్రీ అయివుంటే చాల మంచిది. మరియు రెండవ పంచవర్ష ప్రణాళిక క్రింద డ్రిల్లుమాస్టర్లకు 'కట్' ఎలవెన్సు యివ్వడానికి పథకాలున్నవి. కాని వీటికి సంబంధించిన ఆజ్ఞలుమాత్రం స్కూళ్ళకు రాలేదు. విద్యాశాఖాధికారులు తగు ఆజ్ఞలు పంపుతారని ఆశిస్తాను.

రిట్రెంచ్‌మెంటు

స్థానిక సంస్థలుగాని, ఎయిడెడ్ మేనేజిమెంట్లుగాని తమ క్రింద పని చేసే ఉపాధ్యాయుల 'సీనియారిటీ' లిస్టు తయారు చేయుటలేదు. ఒకవేళ ఉన్నా ఒక సంవత్సరం రిట్రెంచిమెంటు అయి, ప్రొబేషనరీ హక్కు వున్నవారినిగూడ - మరుసటి సంవత్సరం ఉద్యోగాలిస్తారనని

పి. శ్రీరామమూర్తి

యం. ఎల్. సి.

వచ్చినపుడు ఏ వైస్ సీనియారిటీ ప్రకారంగాకుండా అధికారులు యిష్టంవచ్చినట్లు ఉద్యోగాలిస్తున్న ఫిర్యాదులుగూడ వచ్చినవి. ఇక ప్రైవేటులు మేనేజిమెంటు స్కూళ్ళలో అన్ని అస్థానలున్నవారికి గూడ ఏయేటికాయేడు తాత్కాలికంగా నియమించే ఘటనలెన్నో వున్నాయి. కనుక వివిధ మేనేజిమెంట్లలో జరిగే అక్రమాలను అరికట్టడానికి ప్రభుత్వం ఒక పథకం తయారు చేయాలని మనవి చేస్తున్నాను.

ప్రతి సంవత్సరం జూలైనెల ఉపాధ్యాయులకు సంకటప్రాయమైనది. రిట్రెంచిమెంటుతోపాటు బదిలీల రాబ్బింది మరొకటి. ఉపాధ్యాయులపై ఫిర్యాదులకు మందు బదిలీగాదని మనవిచేస్తున్నాను. అధికారులు సాధ్యమైనంతవరకు పాఠశాలకు వెళ్ళి ఫిర్యాదులపై విచారణ జరిపి పాఠశాలలో సామరస్యం నెలకొలిగాను ప్రయత్నించాలి. భార్యాభర్తలు ఉపాధ్యాయులైన వారిని విడివిడిగా దూరప్రదేశాలకు బదిలీ చేయడం అన్యాయం. సాధ్యమైనంత వరకు వారిద్దరియులు ఒకే ప్రదేశంలోనే వుండేటట్లు చూడాలి.

పాఠ్య పుస్తకాలు

పాఠ్య పుస్తకాల సప్లయి చూస్తే చాల అసంతృప్తిగా వున్నది. పాఠ్య పుస్తకాల జాతీయకరణను ఉపాధ్యాయులం బలపర్చుతున్నాం. కాని దీన్ని కంటుపర్చడంలో ఒక భాగంగానే పాఠ్య పుస్తకాల సప్లయిలోని జాగు ఉన్నదేమో పరిశీలించాలని కోరుతున్నాను. మూడవఫారం వరకు పాఠ్య పుస్తకాలు ప్రచురణ యిత్వబడిన కంపెనీలకు, కొంతధనాన్ని అడ్వాన్సుగా ఇచ్చి కాగితాన్ని సరసమైన రేట్లకు వారికి లభించేందుకు, ప్రభుత్వం సహాయపడాలని మనవిచేస్తున్నాను. పుస్తకాలింకా విరివిగా మార్కెట్‌లోనికి వస్తేనేగాని ప్రస్తుతం జరిగే బ్లాక్‌మార్కెట్ వ్యాపారం ఆగిపోదు.

ఇష్టం చేయడం, పాఠ్యపుస్తకాలు విద్యార్థుల చేతుల్లోకిరావడం, బదిలీలు వగైరా కార్యక్రమం జూలై ఆఖరుకు కూడా పూర్తిగాకపోతే పాఠశాలల్లో చదువు కార్యక్రమం ఒక గాడిన పడటానికి ఆగస్టునెల మధ్యదాకా పడుతుంది. దగ్గరా నెలవులు వస్తేనే బడులో వస్తాయి. ఇలా మొదటి తరమంతా వృథా అవుతున్నది. కావున ఈ విషయాన్ని తరచిచూచి చదువు కార్యక్రమం జూలై ఆరంభం నుండి ప్రారంభం కావడానికి మార్గాన్వేషణకు - ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖాధికారులతో కూడిన కమిటీని వేయాలని కోరుతున్నాను. ఇప్పుడు వేయదలచిన కమిటీకే కాకుండా విస్తృత పర్చాలని మంచిది.

ప్రాథమిక పాఠశాలలు

ఎయిడెడ్ పాఠశాలల్లో ప్రాథమికోపాధ్యాయులకు వృత్తిభద్రత లేకుండా వున్నది. 3 నెలల నోటీసులు సర్వసాధారణ మౌతున్నాయి. ప్రభుత్వం నిబంధనలను ఉపాధ్యాయులకు సహాయకారిగా ఉండునట్లు మార్చాలని కోరుతున్నాను. లేదా స్కూళ్లను ప్రభుత్వం త్వరగా స్వీకరించాలి.

కొన్ని మునిసిపాలిటీలు తమ ప్రాంతంలోని ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలను తమ క్రిందకు తీసుకుంటామన్నపుడు ప్రభుత్వం తప్పకుండా అంగీకరించాలి. అలా వీలుగానిచో కొన్ని గ్రామస్కూళ్ళను ప్రారంభించడానికి మునిసిపాలిటీలకు అనుమతి నివ్వాలి.

ఇక పంచాయితీల ఆధీనంలోని ప్రాథమిక పాఠశాలలను స్థానిక సంస్థల పాఠశాలల తరగతులోనికి చేర్చాలని, అప్పుడే అటువంటి ఉపాధ్యాయులకు రక్షణ, సౌకర్యాలుంటాయని ప్రభుత్వానికి విన్నవిస్తున్నాను.

ఒకే తాలూకాలో గానుంటా, అనేక తాలూకాలలో ఒకే మిషన్ మేనేజిమెంటుక్రింద పనిచేస్తున్న ప్రాథమికోపాధ్యాయులలో ఎక్కువ సర్వీసు కలిగిన వారిని, ఆ మేనేజిమెంటుక్రింద వుండే యితర తాలూకాలలో పనిచేసే తక్కువ సర్వీసుకల్గిన టీచర్లు పని చేస్తున్నప్పటికీ విద్యాశాఖ డైరక్టరుగారి ప్రొసీడింగ్సు ప్రకారం రిట్రెంచి చేస్తున్నారనే ఫిర్యాదులు వచ్చినై. మిషన్ పాఠశాలల ఒకే మేనేజిమెంటును ఒకే యూనిట్‌గా తీసికొని న్యాయం కలిగించాలని కోరుచున్నాను. అయితే బదిలీలు మాత్రం ఒక తాలూకాలోపలే చేయవచ్చు.

తరగతులు

కొన్నిచోట్లలో విద్యార్థుల సంఖ్య తగ్గుటంవల్ల అధ్యాపకులను రిట్రెంచి చేస్తారనే వార్తలు వస్తున్నాయి. నిరుద్యోగం, గ్రామీణ ఆర్థిక మాంద్యంతోబాటు, ప్రీయూనివర్సిటీ, మూడేళ్ళ డిగ్రీకోర్సు-పెక్కిన్ కోర్సుల విభజనలుగూడా విద్యార్థులకు లభించక తికమక పడుచుండుటవల్ల కాలేజీలలో వీరి సంఖ్య తగ్గుచున్నది. మరొక విషయం - రెండేళ్ళుదుపాస్లు ఇంటర్ పరీక్షకు కూర్చున్న విద్యార్థికి వీరిలో ఒకపారి అయినా ఒక సబ్జెక్టులో 25% మార్కులు వస్తే చాలు అనే నిబంధన లేకపోవడంవల్ల - యింటర్ తప్పిన వారికి మూడేళ్ళ డిగ్రీకోర్సులో చేరే అవకాశం లభించడంలేదు. అందువల్ల యూనివర్సిటీ అధికారులపై ఆర్డరులు తొలగిస్తే ఇంకా కొందరు డిగ్రీకోర్సులో చేరుతారు.

కాలేజి ఉపాధ్యాయులకు 'యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్' సిఫార్సుల ప్రకారం జీతాలివ్వడానికి డబ్బులేకుండున్నారు కాలేజి కమిటీవారు. ప్రభుత్వం పొదుపుపేరుతో దీన్ని పరిశీలించి - అప్పులరూపంలోగాని, గ్రాంటుల రూపంలోగాని, కాలేజి కమిటీలకు ఆర్థికంగా ఆదుకొని ఉపాధ్యాయులకు అధిక జీతాలు వచ్చేలాగు ప్రయత్నించాలి.

మొత్తం మన రాష్ట్రంలోని విద్యా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పూనుకోవాలనీ, అందుకు ఉపాధ్యాయ ప్రతినిధులు సహకరిస్తారని మనవి చేస్తున్నాను.

కాంగ్రెస్ అధిష్ఠానవర్గం కేరళ కాంగ్రెస్‌ను అదుపులో పెట్టాలి

రాష్ట్రీకమ్యూనిస్టు నాయకుడు శ్రీ నాగిరెడ్డి విజ్ఞప్తి

బ్రాహ్మణబాడి, ఆగస్టు 2

"ఆంధ్రరాష్ట్ర శాసనసభలో మా పార్టీ బలమైన ప్రతిపక్షంగా ఉండి ప్రభుత్వాన్ని నడగడలాడించగలిగివున్నప్పుడు ప్రస్తుతం కేరళలో కాంగ్రెసుపార్టీ చేస్తున్నటువంటి అల్లరి వర్యలకు దిగిన ఒక్క ఉదాహరణైనా ఉందా? ప్రస్తుతం శాసనసభలో బలంగా లేకపోయినప్పటికీ మా పార్టీ 60 మేల సభ్యత్వంతో రాష్ట్రంలో ఒక బలీయమైన శక్తిగా ఉంది. ఇక్కడ మాదిరి కమ్యూనిస్టుపార్టీ కేరళ కాంగ్రెస్ పార్టీవలె ప్రవర్తిస్తే ఎలా ఉంటుంది. కాబట్టి కాంగ్రెసు అధిష్ఠానవర్గం కేరళలో తమ పార్టీని అదుపులో పెట్టుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను." అని పార్లమెంటు సభ్యుడూ, రాష్ట్ర కమ్యూనిస్టుశాఖకార్యదర్శీ శ్రీ తరిమెల నాగిరెడ్డిగారు నేడిక్కడ జరిగిన బహిరంగసభలో అన్నారు.

సభకు 15 వేలమంది ప్రజలు వచ్చారు. సభజరిగే ప్రదేశమంతా శ్రీ పురుషులతో కిక్కిరిసిపోయింది. సభకు కెడవల్లి కమ్యూనిస్టు నాయకులు, శాసనమండలి సభ్యుడూ అయిన శ్రీ వై. ఈశ్వరరెడ్డిగారు అధ్యక్షత వహించారు.

శ్రీ నాగిరెడ్డిగారు జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులపై దీర్ఘంగా ఉపన్యసించారు.

అంతకుముందు స్థానిక శాసనసభ్యుడు శ్రీ చంద్ర ఓబులరెడ్డిగారు ప్రభుత్వం నియమిస్తున్న కమిటీలలో ప్రతిపక్షాలకు స్థానం లేకుండా చేస్తున్నదనీ, ఇలాంటి పాక్షిక వైఖరితో ప్రజాస్వామ్యం లభించదని విమర్శించారు.

అధ్యక్షులు కమ్యూనిస్టు పార్టీకి ప్రజల ఆర్థికంగా సహాయం చేయాలని విజ్ఞప్తిచేశారు.

హుస్సేనీ బాబు కిరణవారి 'ప్రజా విజయం' బుర్రకథతో సభముగిసింది.

మునిసిపాలిటీ ఏర్పాటుకు నిడుబ్రోలు పంచాయితీ అసమ్మతి

నిడుబ్రోలు, ఆగస్టు 4

నిడుబ్రోలు పొన్నూరు పంచాయితీలను కలిపి పొన్నూరు మునిసిపాలిటీగా యేర్పాటు చేయుటకు తమ తీవ్ర అసమ్మతిని తెలుపుతూ నిడుబ్రోలు పంచాయితీబోర్డు, శ్రీ కొసరాజు బ్రహ్మయ్యగారి అధ్యక్షతన ఈనెల 26 న సమావేశమై ఏకగ్రీవంగా తీర్మానించింది.

తీర్మానంలో ఇలా వివరించారు. 1932 కు ముందు ఈ రెండు గ్రామాలు, పొన్నూరుయూనియన్‌గా వున్నప్పుడు రోడ్లు మరమ్మత్తు నిర్మాణముగాని, ఇతరవిధమైన గ్రామాభివృద్ధిలేక పరిపాలన అసంతృప్తికరంగా నడిచింది. రెండు గ్రామాల యూనియన్ మొబ్బుమధ్య ప్రజలమధ్యతగాదాలు, ద్వేషాలు, కోర్టు వ్యవహారాలు హెచ్చిపోయి పరిపాలన స్తంభించిపోయింది. అప్పటి పరిస్థితులలో మద్రాసు ప్రభుత్వం, పొన్నూరు యూనియన్‌ను విడగొట్టి నిడుబ్రోలు, పొన్నూరు వేర్వేరు పంచాయితీలుగా యేర్పాటు జేసింది. అప్పటినుండి నేటి వరకు, యీ గ్రామాల మధ్య తగాదాలు సమసిపోయి పంచాయితీ పరిపాలనలో పోటాపోటీగా, గ్రామ అవసరాలు, ప్రజాక్షేమాలు సమన్వరించి పరిపాలన నిర్వహించ బడుచున్నది.

ఇప్పటికే పొయేటి పిన్నులకు గురి అవుతున్న రైతులు, కూలీలు, పారిశ్రామికులు, మున్సిపాలిటీలో హెచ్చింపబడే అదనపు పిన్నులకు గురియగుదురు.

ఇట్టి పరిస్థితులలో పంచాయితీవారు కోరకనే ప్రభుత్వం తమంతతామే యీ మునిసిపాలిటీ ప్రతిపాదనను ప్రజలమీద రుద్దుటకు ప్రయత్నించడం కర్తవ్యం.

ఆంధ్రప్రదేశ్ భూ సంస్కరణలు

సోషలిస్టుపార్టి విమర్శ

చిలకలూరిపేట, ఆగస్టు 4

ఆంధ్రప్రభుత్వంవారు ప్రకటించిన భూ సంస్కరణలు లక్ష్యానికి భిన్నంగా వున్నవని తీవ్రంగా నిరసిస్తూ గుంటూరుజిల్లా సోషలిస్టుపార్టీ కార్యకర్త సమావేశంలో తీర్మానించారు.

ఈ సమావేశం జూలై 28 వ తేదీన చిలకలూరిపేటలో శ్రీ పడాల సుబ్బారావుగారి అధ్యక్షతను జరిగింది. రాష్ట్రపార్టీ కార్యదర్శి శ్రీ యల్. నారాయణ, శ్రీ రాజమల్లు (ఎం.ఎల్.సీ.) గార్లు హాజరయ్యారు.

పంచదార ఫ్యాక్టరీలకు ఉపయోగపడే భూములు విస్తరణలో చేసిన మినహాయింపు లాంటిని భూస్వాములకు లాభిస్తాయని, ఈ మినహాయింపులన్నిటినిరద్దుచేయవలసిందిగా కోరారు. ప్రజాశాఖ సూచించిన విధంగా గరిష్టపరిమితి రు. 8600 గా నిర్ణయించవలసిందిగా కోరారు.

ఇప్పటికే తలకుమించిన పన్నులను చెల్లించుకొస్తున్న రైతాంగంపై యింకా నీటి తీరువాను పెంచడానికి చేసిన ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించాలని కోరారు.

పన్నెత్తి చేయి జారనికి ప్రభుత్వ శాస్త్రీయకు తీసుకున్న నిర్ణయాన్ని పూర్తిగా బలపరుస్తూ తీర్మానించారు.

పల్నాటిసీమలో పాలకుల్యత్యాలకు తగ్గ సమావేశం వారు తీవ్రంగా నిరసించారు.

పాయంత్రం బహిరంగసభ జరిగింది. శ్రీ మహాదేవ సింగ్, శ్రీ ఎం. సత్యనారాయణరాజు (ఎం.ఎల్.సీ.), శ్రీ ఎ. చక్రధర్ (ఎం. పి.) గార్లు ఉపన్యసించారు.

సభలు సమావేశాలు

ఒంగోలు శాఖా 4 వ వ్యవసాయశాఖ మహాసభ పేర్నమిట్టలో ఈనెల 11,12 తేదీలలో జరుగుతుంది.

భాగవతార్కులు సన్మానం

బెజవాడ, ఆగస్టు 1

తెలుగు వాఙ్మయులు, విద్యాదాన కర్ణ బిరుదాంకితులు అయిన శ్రీ తెల్లకుల వెంకటేశ్వరగుప్త భాగవతార్ గారికి జూలై 30 వ తేదీన విజయవాడ నగరంలో సన్మానం జరిపారు. సు 1216 రూపాయలు, బంగారు పతకము బహూకరించారు. సభకు శ్రీ కపిలవాయి శాస్త్రిరావుగారు అధ్యక్షత వహించారు.

యర్రుపాలెం కమ్యూనిస్టు పార్టీ శాఖ సమావేశం

మధిర, ఆగస్టు 4

ఖమ్మంజిల్లా మధిర తాలూకా యర్రుపాలెం గ్రామ కమ్యూనిస్టు పార్టీ శాఖ సమావేశం శ్రీ ఘంటా సింగారావుగారి అధ్యక్షతను జరిగింది. శ్రీ జాబూడి సత్యనారాయణగారు కార్యదర్శిగా అయిదుగురితో కమిటీని ఎన్నుకొన్నారు.

విటమినులు ఐరన్ అధికముగా చేర్చబడిన

సాతె అరెంజ్ బిస్కట్లు



మాజ్డ దీపములు

ఎక్కువ కాలము ప్రకాశవంతముగా వెలుగును

AIC 195 TB

నిర్మాణంచేయబడిన వీలుగల:
రఘునాథ ట్రేడింగ్ కార్పొరేషన్
మెయిన్‌రోడ్ - గుంటూరు
మాచ్‌ఖండ్ ఎలక్ట్రికల్ స్టోర్సు
బిసెంటురోడ్ - గవర్నరుపేట - విజయవాడ
ప్రభాత్ ఎలక్ట్రికల్ స్టోర్సు
మెయిన్‌రోడ్ - రేపల్లె

మీ జీవిత బీమా పోలిసీ

- పోలిసీ వివరములు జాగ్రత్తగా చదవండి
- ప్రీమియమును చెల్లించుటలోను లోపములను గుర్తుంచుకోండి
- పాలసీలను గురించిన అంగీకారము, నామినేషను తదితరాలకు పోలిసీని యిచ్చుటకు నియామకము మొదలైన లాంఛనములన్నింటిని పూర్తి చెయ్యండి
- మీ పోలిసీ, తత్సంబంధమైన అన్ని కాగితములను జాగ్రత్తగా భద్రపరచండి

మీకు యీ పై విషయాలలో సలహా కావలసినట్లైతే, మీ లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ డివిజనుకాని ఫీల్డ్ ఆఫీసరునుగాని అడగండి.

*

ASP/LIC/AS-8 TEL

లైఫ్ ఇన్‌స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

ఆదర్శాలడుగంటిన కాంగ్రెస్

కోవెలకుంట్ల సభలో విమర్శ

కోవెలకుంట్ల, ఆగస్టు 1

"జిల్లాలో కొందరికి ఐస్సు రూట్లిస్తించి వారినుండి వెలకొరి ఆదాయం ఏర్పాటు చేసుకొన్న శ్రీ పిదతల రంగారెడ్డి అధ్యక్షతన నడిచే కాంగ్రెసుకూ స్వతంత్రం కోసం పోరాడిన కాంగ్రెసుకూ హస్తిమశకాంతరముంది. రాజకీయ బాధితులపై చేసుతో అనంతపురం పట్టణంలో లక్ష రూపాయల వెలచేసే ఇళ్ళస్థలం సంపాదించిన శ్రీ సంజీవరెడ్డి కాంగ్రెసుకునూ నేటి కాంగ్రెసుకూ కాదు" తమ ఆవేదనను కర్నూలు జిల్లా కాంగ్రెస్ శాసనసభ్యుడు శ్రీ బి. వి. కుర్మారెడ్డి అన్నారు. కోవెలకుంట్ల ప్రజలకు పరిచయం లేని ముఖ్యమంత్రి గతవారం 28 వ తేదీన దుర్గ నిరసన తెల్పడానికై మరుసటి దినం సభ ఏర్పాటుచేశారు.

సభకు శ్రీ పి. రామనాథశాస్త్రి అధ్యక్షత వహించారు.

51 లో జరిగిన రాష్ట్రకాంగ్రెస్ ఎన్నికల్లో తనకు సంబంధించిన 7 ఓట్లు శ్రీ సంజీవరెడ్డికి వేయించి వుండకపోతే సంజీవరెడ్డి రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడయ్యే అవకాశముండేదేనని, కాని శ్రీ సంజీవరెడ్డి ఆరోజుల మరతి, కేవలం తన చప్పుడేతెలుసుకుని ఉండనివారి వందనని కాంగ్రెసునుండి గెంటించివేస్తున్నాడని విమర్శించారు.

శ్రీ పి. రామనాథశాస్త్రి, శ్రీ టి. పుట్టస్వామి ముఖ్యమంత్రి ఆనాడు సభలో అవలంబించిన వైఖరి అతని హోదాకు తగినదికాదని విమర్శించారు.

పంజాబు రాష్ట్రంలో మొదటు బాపు జల్బు పోలి గత రుదు మూడు వారాలలో 27 కుక్కలు చనిపోయినట్లు తెలుస్తోంది.

విద్యార్థి సమస్యపై అఖిలపక్ష సభ

అన్ని పార్టీలవారికీ కేరళ కమ్యూనిస్టు కమిటీ ఆహ్వానం

తిరువనంతపురం, ఆగస్టు 6

విద్యార్థులు రాజ్యాంగ విరుద్ధమైన హింసాచర్యల్లో పాల్గొనకుండా నివారించడం అనే ప్రాథమిక సమస్యను చర్చించడంకోసం కేరళ కమ్యూనిస్టుకమిటీవారు అన్ని పార్టీల ప్రతినిధులను, ఇతర ప్రముఖులను ఆహ్వానించారు.

విద్యార్థుల ఆందోళన పరిష్కారం అవడంవల్ల ఇప్పుడిలాంటి చర్చ అవసరమైన వాతావరణం ఏర్పడింది అన్నారు.

ఇలాంటి చర్యలు దేశానికి భారీ భారత నిర్మాతలైన విద్యార్థులకు శ్రేయస్కరమేనా అన్న విషయాన్ని గురించి తీవ్రంగా ఆలోచించవలసి వుందని పేర్కొన్నారు.

విద్యార్థుల ఆందోళన పరిష్కార పద్ధతి సంతృప్తికరంగా వుందని పేర్కొన్నారు.

ఈ ఒప్పందం ప్రభుత్వ దౌర్బల్యానికి, లొంగుబాటుతనమన్నదానికి అని కొన్ని పార్టీలవారు చేసిన ఆరోపణను రాష్ట్ర కమిటీవారు ఖండించారు.

విచారణ ముగిసేలోగా విద్యార్థులకు ఉచిత పథక ప్రయాణం కల్పించాలని ఆందోళన సందర్భంలో అరెస్టు అయిన వారందరినీ విడిచిపెట్టాలనీ ప్రభుత్వం చేసిన నిర్ణయం కమ్యూనిస్టు ప్రభుత్వం ప్రజాతంత్ర సూత్రాల పరిరక్షణకు ఎంత సిద్ధంగా వుందో సూచిస్తుందని వారు పేర్కొన్నారు.

ఢిల్లీలో కేరళ కాంగ్రెస్ ప్రతినిధులు

ఠాకూర్, కృష్ణమీనన్‌గార్లతో సంప్రతింపులు

న్యూఢిల్లీ, ఆగస్టు 6

కేరళ కాంగ్రెసు ప్రతినిధివర్గ సభ్యులైన శ్రీ దామోదర మీనన్, శ్రీ పనంపల్లి గోవిందమీనన్, స్టీఫెన్ జార్జు నేడు కాంగ్రెసు అధ్యక్షుడు దేబార్‌తోను, రక్షణమంత్రి కృష్ణ మేనన్‌తోను కేరళ పరిస్థితిపై చర్చలు సాగించారు. వారు ఈ వేళ శ్రీ ప్రధాని నెహ్రూను కూడా కలుసుకొన్నారు.

కేరళ కాంగ్రెసు ప్రతినిధివర్గ సభ్యులు మంగళవారం ఢిల్లీలో నేడొక పత్రికా గోష్ఠి జరిపారు. విలేకరులు వారిని ఉక్కిరి బిక్కిరి చేస్తూ ప్రశ్నల వర్షం కురిపించారు. ఢిల్లీలో సంప్రతింపులన్నీ పూర్తి అయిన పిమ్మట, విలేకరులు చేసే ప్రశ్నలకు తాము కొంతవరకు సమాధానం చెప్పగలమని వారు మర్యాదగా అన్నారు.

కేరళలో పరిస్థితిని గురించి ప్రధాని నెహ్రూ చెప్పుతున్నదానికీ మీరు చెప్పుతున్నది పూర్తిగా విరుద్ధంగా వున్నదే అని విలేకరులు వేసిన ప్రశ్నకు శ్రీ దామోదరమీనన్ సమాధానమిస్తూ "కేరళలో పరిస్థితులు సాధారణంగానే వున్నాయని శ్రీ నెహ్రూ ఎక్కడా చెప్పలేదుగా" అని ఆయన తిప్పికొట్టారు.

కేరళలో పరిస్థితులు అసాధారణమైనవని కాదనీ, అక్కడ చిల్లర మల్లర తగవులు జరుగుతున్నవనీ, కేంద్రం రాజ్యాంగబద్ధంగా వలసినపని తీరదనీ, కేరళలో అంతర్యుద్ధ పరిస్థితులు ఏర్పడినవనటం పరిశీలనీయమని ప్రధాని నెహ్రూ ఈ మధ్య కలకత్తాలో చెప్పిన సంగతి పొరపాటుకు బలిమే.

చందనతోపు కాల్పుల విచారణ

న్యాయమూర్తి శంకరన్ నియామకం

తిరువనంతపురం, ఆగస్టు 6

చందనతోపు జిడిపిక్సు ఫ్యాక్టరీ కార్మికులపై మొన్న జూలై 29 న జరిగిన కాల్పులను గురించి విచారించడానికి కేరళ ప్రభుత్వం హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కె. శంకరన్‌ను నియమించింది. ఈయన తన నివేదికను సెప్టెంబరు 1 వ తేదీ నాటికి ప్రభుత్వానికి సమర్పించాలి.

సేనలఉపసంహరణ

ఎప్పుడు సాధ్యమో చెప్పలేనని మర్ఫీ

బీరూట్, ఆగస్టు 6

లెబనాన్‌నుండి అమెరికా సేనల ఉపసంహరణ ఎప్పుడు సాధ్యం కాగలదో చెప్పటం ఇప్పుడే అసాధ్యమని అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ ప్రత్యేక దూత రాబర్టు మర్ఫీ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ చెప్పారు.

లెబనాన్ అధ్యక్షుడుగా ఎన్నికైన జనరల్ మహాబ్‌తో అమెరికా సేనల ఉపసంహరణ సమస్యపై తాను చర్చించినమాట నిజమేనని మర్ఫీ అన్నారు. అయితే ఆ చర్చల విశేషాలను బయటపెట్టడానికి ఆయన నిరాకరించారు.

లెబనాన్‌లో పరిస్థితులు పూర్తిగా చక్కబడినవని లెబనాన్ ప్రభుత్వం భావించినప్పుడు మాత్రమే అమెరికా సేనల ఉపసంహరణ జరగటానికి అవకాశం వున్నదని మర్ఫీ చెప్పారు.

లెబనాన్‌లో పరిస్థితులను చక్కబర్చటానికి కొత్త అధ్యక్షుడు మహాబ్ కృషిచేస్తున్నట్టు తాను భావిస్తున్నదని మర్ఫీ అన్నారు.

జోర్డాన్‌కు అమెరికా సేనలను పంపించేసమస్య లేదనిఆయన చెప్పారు

పశ్చిమ ఆసియా సమస్యలపై ప్రస్తుతం అమెరికా అనుసరిస్తున్న వైఖరి సరియైనదని నేను భావిస్తున్నాను. గతంలో అమెరికా ఏకపక్షంగా తప్పులు చేసి వుంటే వుండవుగాక కాని, ఇప్పటి అమెరికా విధానం సరియైనదే. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అమెరికా విధానం మారుతుందని మర్ఫీ చెప్పారు.

ఐక్య అరబ్ రిపబ్లిక్ మరియు సిరియా మధ్య ఏర్పడిన సమాఖ్యను అమెరికా గుర్తించగలదా అని ప్రశ్నించగా, ఈ విషయంలో తానేమీ చెప్పలేనని మర్ఫీ సమాధానమిచ్చారు.

రెండో బాండుంగ్ మహాసభ

ఈఏడాదిలోనే సంభవం

ఇండొనేషియా మాజీ ప్రధాని వెల్లడి

టోకియో, ఆగస్టు 6

ఆసియా-ఆఫ్రికా దేశాల ద్వితీయ మహాసభను ఈ సంవత్సరంలోనే జరపటానికి సన్నాహాలు సాగుతున్నట్టు ఇండొనేషియా మాజీ ప్రధాని డాక్టరు అలీ సాస్త్రో అమిజోజో నేడిక్కడ వెల్లడించారు.

ప్రస్తుతం ఐరాసలో ఇండొనేషియా ప్రతినిధివర్గ నాయకుడుగా పనిచేస్తున్న డాక్టరు అమిజోజో తన ప్రభుత్వంతో సంప్రతింపులుజరిపి, ఐరాస కార్యాలయానికి తిరిగి పోకూ నేడిక్కడకు వచ్చారు. టోకియోలో పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ ఆయన ఇలా చెప్పారు:

ఆసియా, ఆఫ్రికా దేశాల ద్వితీయ మహాసభ జరగాలని గట్టిగా కోరుతున్నవారిలో నేనొకడిని. టోకియో నుంచి వస్తున్న వార్తల ప్రకారం విశ్వఆరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్, మరికొందరు ఆసియా - ఆఫ్రికా దేశాల నాయకులు ఈ సంవత్సరంలోనే ద్వితీయ మహాసభను ఏర్పాటు చేయటానికి సన్నాహాలు సాగిస్తున్నట్లు తెలుస్తున్నదని ఆయన చెప్పారు.

పశ్చిమ ఆసియా పరిస్థితిపై శిఖరాగ్ర సభ జరపటానికి ఇప్పుడు సాగుతున్న ప్రయత్నాలు విఫలమైన పక్షంలో, ఐరాస జనరల్ అసెంబ్లీని వెంటనే సమావేశ పరచటం జరుగుతుందనీ, జనరల్ అసెంబ్లీ సమావేశంలో ఆసియా, ఆఫ్రికా దేశాల వాణి శిఖరాగ్ర సభలకన్నా మరింత తీవ్రస్థాయిలో వినిపించ కలదనీ అలీశాస్త్రో అమిజోజో అన్నారు.

వలస విధానాలను, ఒక దేశంఆంతరంగిక వ్యవహారాలలో పరుల ప్రమేయాన్ని ఆసియా, ఆఫ్రికా దేశాలు ఐక్య కంఠంతో ఖండించ గలవని ఆయన చెప్పారు.

తేరళలో సహకార సాగుపథకాలు

తిరువేంద్రం ఆగస్టు 6

కేరళ సర్వోదయ మండలి నిధులు సుమారుగా 40 వేల వ్యయంతో ఒక సహకారసాగు పథకాన్ని కేరళ ప్రభుత్వం మంజూరు చేసింది. నీలంబూర్ తాలూకాలో వెయ్యి ఎకరాల అడవిభూమిని భూదానోద్యమానికి యిచ్చారు. ఈ సొసైటీ ఈ భూమిని సాగులోనికి తీసుకొని వస్తుంది.

ప్రస్తుతం 500 ఎకరాల భూమిని సాగుచేసి 80 కుటుంబాలవారు సాగులోకి తెచ్చారు. ఇక్కడ కూడ ప్రభుత్వం ఒక సహకార సొసైటీని నెలకొల్పుతూంది. వీరికి ప్రభుత్వం అప్పులుకూడా యిచ్చింది.

గోవిందన్ నాయర్ ప్రసంగం

(1 వ పేజీ తరువాయి)

తాను పూనుకొనగానే ఆ పార్టీ అనుయాయులు తప్పు చేస్తే ఆ తప్పులను సరిదిద్దుతామనీ కాని కరంద్రపల్లి ఘటనలకు దోహదీసిన వివిధ కారణాలను జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. ఇటువంటి దురదృష్టకర ఘటనలు ఇకముందు సంభవించకుండా అందరూ తగుజాగ్రత్త తీసుకోవాలని అన్నారు.

పాఠ్యపుస్తకాలలోని అంశాలపై వచ్చిన ఫిర్యాదుల గురించి చెబుతూ శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ వంటి ప్రఖ్యాత విద్యావేత్తల నిర్ణయాలకు తాము కట్టుబడి ఉంటామని అన్నారు. ఈ ఫిర్యాదులను లేవదీసిందికూడా కొందరు స్వప్రయోజన పరులేనని తమ సిద్ధాంతాలను పిల్లలకు మారిపోయడానికి కమ్యూనిస్టులు యత్నిస్తున్నట్లు వీరు కేకలు వేస్తున్నారనీ ఇవి బైటవారికి కొంత అనుమానం కల్గిస్తే కల్గించవచ్చునని అందుచేత ఇందుపై విచారణ జరిపించడానికి తాము సిద్ధమేనన్నారు. భారత ఉపాధ్యక్షులుగా ఉన్న గురుతర బాధ్యతలు అడ్డురాకపోతే శ్రీ రాధాకృష్ణన్ ఈ పాఠ్య పుస్తకాలను పరిశీలించి అభిప్రాయం ఇవ్వాలని కోరుతున్నాం. వారు ఏ అభిప్రాయం చెబితే తాము దానిని శిరసావహిస్తామన్నారు. ఒకానొక వేళ వారికి తీరిక లేకపోతే అఖిల భారత స్థాయిలో ఉన్న విద్యావేత్త లెవరి తీర్పునైనా తాము సంసిద్ధులమని అన్నారు.

అఖిలపక్ష సమావేశాలు

రాష్ట్ర రాజకీయాలలో మంచి వాతావరణం తీసుకురావడానికి ఉపకరించేటట్లయితే అఖిలపక్ష సమావేశాలు జరిపించడానికి తాము ఎల్లప్పుడు సంసిద్ధమే నన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధికర శాసనాలకు, ఇతర జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమాలకు అఖిలపక్ష సమావేశాలు తోడ్పడే విధంగా ఉండాలన్నారు. పరస్పర చర్చల ద్వారా సమావేశాల ద్వారా రాష్ట్రంలో ఆటువంటి సుహృద్భావ వాతావరణం తీసుకురాగల్గితే రాష్ట్రానికి ఎంతో మేలు చేసినవారమవుతామని అన్నారు.

రాబోవు శాసనసభ సమావేశంలో ప్రభుత్వం విద్యాబిల్లును ప్రవేశపెట్టనున్నదని, సుప్రీంకోర్టు తీర్పుద్వారా అందులో చేయవలసిన సవరణలన్నింటిని చేశామనీ శ్రీ గోవిందన్ నాయర్ అన్నారు. బిల్లులో యిటువంటి మార్పులు చేసిన తర్వాత ఎవరికీ అభ్యంతరం ఉండవలసిన అవసరం లేదనీ, ఈ బిల్లుపై అన్నిపార్టీలవారు కలిసి చర్చించి ఒక అంగీకారానికివస్తే శాసనసభలో ఆమోదానికి పెట్టవచ్చునని అన్నారు.

కేరళలో ప్రతిపక్షాల వైఖరి

సోషలిస్టుపార్టీ నాయకుని విమర్శ

బెంగుళూరు, ఆగస్టు 6

కేరళ పరిస్థితులపై కాంగ్రెసు, ప్రజాసోషలిస్టుపార్టీలు తీసుకొన్న వైఖరిని సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ మధులిమాయే నేడిక్కడ తీవ్రంగా ఖండించారు.

ఆయన ఒక పత్రికా ప్రకటన చేస్తూ యిలా అన్నారు.

కేరళలో జరిగిన పోలీసు కాల్పులను ఖండించడానికీ, అక్కడ పౌరసత్వ హక్కులను అరికడుతున్నారని విమర్శించడానికి కాంగ్రెసు, ప్రజాసోషలిస్టుపార్టీలకు ఎలాంటి నైతిక హక్కున్నదని నేనుప్రశ్నించుకున్నాను గతంలో అధికారంలోవున్న ఆ రెండు పార్టీలు కాల్పులు జరిపించలేదా? పౌర హక్కులకు భంగం కలిగించలేదా? అరెస్టులు, లాఠీ చార్జీలు చేయలేదా? మొన్నటి కదా లక్నోలో విద్యార్థులపై కాల్పులు జరిపించింది? అయితే నిరాయుధులైన కార్మికులపై కమ్యూనిస్టు ప్రభుత్వం కాల్పులు జరపడం పూర్తిగా తప్పే.

హిందూ పత్రిక ప్రచురణ బంద్

పనివారి సమ్మె ఫలితంగా

మద్రాసు, ఆగస్టు 6

మద్రాసు నుంచి ప్రచురించే "హిందూ" పత్రిక నేడు వెలువడలేదు. ఈ పత్రిక 80 సంవత్సరాల చరిత్రలోనూ ఇలా ఆగిపోవడం ఇదే ప్రథమం.

(ఈవార్త క్లుప్తంగా నిన్న ఇచ్చాము — సం.)

అలవికాని పరిస్థితుల మూలంగా ఆగస్టు 5 వ తేదీ ఉదయం సంచికలను, విమాన టపా సంచికలను ప్రచురించ లేకపోయామని హిందూ పత్రిక నిర్వాహకులు నేటి ఉదయం "ఇండియన్ ఎక్స్‌ప్రెస్" పత్రికలో ఒక ప్రకటన చేశారు. పరిస్థితులు తమకుపడిన వెంటనే తిరిగి ప్రచురణ ప్రారంభించగలమని చెప్పారు.

హిందూ పత్రికలో మొత్తం వేయిమంది పనిచేస్తున్నారు. ఇందులో సుమారు అయిదు వందలమంది "హిందూ ఆఫీస్, సేవలర్ ట్రేడ్ ఉద్యోగుల సంఘం"లో సభ్యులు. ఈ సంఘంవారు జూలై 30 వ తేదీ నాటికంటే సమ్మె ప్రారంభించారు. సంఘం ఉపాధ్యక్షుని పనిలోంచి తొలగించినందుకు నిరసనగా యీ సమ్మె మొదలయింది. సమ్మెదారులు ఇతరులను లోనికి వెళ్ళనీయకుండా హిందూ కార్యాలయంముందు పికెటింగు చేస్తున్నారు.

సమ్మెనుఅంతం చేయడంలో సంధిన్న రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ వెంకటరామన్ మేనేజ్‌మెంటుతో చర్చలు జరిపారు. ఆ తర్వాత పనివారి ప్రతినిధులతో మాట్లాడారు.

శ్రీ కస్తూరి శ్రీనివాసన్ ప్రకటన

పనిచేయడానికి ఇష్టపడిన పనివారికి ప్రభుత్వం సామాన్య రక్షణ కూడా కల్పించకపోవడంవల్ల హిందూ పత్రిక ప్రచురణను నిలుపు చేయవలసి వచ్చిందని పత్రికా యజమాని సంపాదకులు అయిన శ్రీ కస్తూరి శ్రీనివాసన్ నేడొక ప్రకటన చేశారు. పరిస్థితులు తమకుపడగానే తిరిగి ప్రచురణ ప్రారంభిస్తామని ఆ ప్రకటనలో తెలిపారు.

ఆంధ్రపాత్రికేయుల అభినందన

హైదరాబాదు, ఆగస్టు 6

హిందూపత్రికలో సమ్మె చేస్తున్న పనివారిని అభినందిస్తూ ఆంధ్రప్రదేశ్ పాత్రికేయుల సంఘంవారు మద్రాసు పాత్రికేయ సంఘంద్వారా నేడొక అభినందన సందేశం పంపారు.

'అమెరికా సైనిక పథకాలలో ఎట్టిమార్పు ఉండబోదు'

లెబనాన్ కొత్త అధ్యక్షుని ప్రసంగంపై

బీరుట్‌లోని అమెరికా దౌత్య ప్రతినిధి వ్యాఖ్య

బీరుట్, ఆగస్టు 6

లెబనాన్‌నుంచి విదేశీ సేనలు వైదొలగాలంటూ కొత్త అధ్యక్షుడు జనరల్ మహాబ్ చెప్పినంతమాత్రాన అమెరికా తన సైనిక పథకాలు మార్చుకోబోదని బీరుట్‌లోని అమెరికా రాయబార కార్యాలయ ప్రతినిధి ఒకరు ప్రకటించారు.

న్యాయశాస్త్ర యుక్తంగా ఏర్పడిన లెబనాన్ ప్రభుత్వం కోరినప్పుడు మాత్రమే అమెరికా సేనలు లెబనాన్ నుంచి వైదొలగుతాయని ఆయన చెప్పారు.

ఈవేళ మరొక వేయిమంది అమెరికన్ సైనికులు లెబనాన్‌లో దిగారు. దీనితో ఈ దేశంలో దిగిన అమెరికన్ సైనికుల సంఖ్య 15 వేలకు పెరిగింది. అసలు లెబనాన్ సైన్యంలో మొత్తం పరిపాలనంతా మాత్రమే కలగన్న సంగతి ఈసందర్భంలో గమనార్హం.

జనరల్ మహాబ్ ప్రసంగంలోని అంతరార్థం ఏమిటో గ్రహించేందుకు అమెరికా ఆయన ప్రసంగాన్ని శ్రద్ధగా పరిశీలిస్తున్నదని అమెరికా రాయబార కార్యాలయ ప్రతినిధి చెప్పారు.

అమెరికాఅధ్యక్షుడు ఐక్ ప్రత్యేక దూత రాబర్టు మర్ఫీ ఈవేళ వైదొలుగబడేముందు లెబనాన్ పాత అధ్యక్షుడు కామిల్ చామూన్‌ను, కొత్త అధ్యక్షుడు మహాబ్‌ను, విదేశాంగ మంత్రి చార్లెస్ మాలిక్‌ను కలుసుకొని, మాట్లాడారు.

ఐరాస జనరల్ అసెంబ్లీ అధ్యక్ష పదవికి త్వరలో జరిగే ఎన్నికల్లో అమెరికా మాలిక్‌ను బలపర్చగలదని రాబర్టు మర్ఫీ మరొకసారి హామీ యిచ్చినట్లు తెలుస్తోంది.

బాగ్దాద్‌కు రష్యా రాయబారి రాక

బాగ్దాద్, ఆగస్టు 6

ఇరాక్‌లో సోవియట్ రాయబారిగా నియమించబడిన గ్రిగోరి జైత్సేవ్ ఈవేళ ఇల్యూషిన్ విమానంలో బాగ్దాద్ చేరారు. ఆయనతో పాటు రాయబార కార్యాలయోద్యోగులు పదహారుమందికూడా వచ్చారు.

1955 లో ఇరాక్ బాగ్దాద్ కూటమిలో చేరినప్పటినుంచి బాగ్దాద్‌లో అసలు సోవియట్ రాయబార కార్యాలయమే లేదు. నేడు తిరిగి అది ప్రారంభమైంది.

సోవియట్ ప్రతిపాదన

(1 వ పేజీ తరువాయి)

ఉన్నారు. బ్రిటిష్ కూటమికి చెందిన దేశాల్లో కొన్నిటికి సన్నాహాలను సాగిస్తూనే ఉన్నారు.

ఈ పరిస్థితుల్లో, అన్ని దేశాల రాజకీయ నాయకుల మధ్య సంబంధాలను పెంపొందించడానికి సోవియటు ప్రత్యేక ప్రాముఖ్యాన్నిస్తాం. ఈ సంబంధాలను అన్ని విధాలా పెంపొందించాలి.

ఐరాస సర్వసభ్య ప్రత్యేక మహాసభ జరగడం ఉద్రిక్తత తగ్గించడానికు దోహదం చేయాలి. శిఖరాగ్ర సమావేశానికి అవకాశం కలిగించగలదు. కాబట్టి సోవియట్ ప్రతిపాదనను అమెరికా బలపరచగలదని ఆశిస్తున్నాను.

బ్రిటన్, ఫ్రాన్సులకు కూడా లేఖలు

ఐరాస సర్వసభ్య సమావేశం జరపాలని ప్రతిపాదిస్తూ బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్‌కూ, ఫ్రెంచి ప్రధాని డిగాలీకీ కూడా క్రుశ్చేవ్ లేఖలు పంపారని టాస్ వార్తాసంస్థ తెలిపింది.

పెకింగ్‌లో చైనా అధ్యక్షుడు మావోతో సమాలోచనలు జరిపి క్రుశ్చేవ్ మాస్కోకు రెండు రోజుల క్రితమే తిరిగి వచ్చారు.

భద్రతా సమితి అధ్యక్షునికి అభ్యర్థన

ఐరాస కార్యాలయం, ఆగస్టు 6

ఐరాస సర్వసభ్య అత్యవసర సమావేశాన్ని జరపవలసిందిగా సోవియట్ ప్రభుత్వం నేడు భద్రతా సమితి అధ్యక్షునికి అభ్యర్థనను అందజేసింది.

ఐరాసలోని సోవియట్ శాశ్వత ప్రతినిధి ఆర్కాడి సోబోలెవ్ నేడు అభ్యర్థనపత్రం భద్రతా సమితి అధ్యక్షుడియిన ఫ్రెంచి ప్రతినిధి గ్విలోమ్ జార్జెస్ పికాట్‌కి ఇచ్చారు. లెబనాన్‌నుండి అమెరికా సేనలను జోర్డాన్ నుండి బ్రిటిష్ సేనలను వైదొలగించడం గురించి చర్చించేందుకే ఈ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సోబోలెవ్ కోరారు.

అమెరికా ఎదురుసూచన

భద్రతాసమితి అధ్యక్షునికి సోవియట్ అభ్యర్థన అందినతరువాత కొంతసేపటికి అమెరికా ప్రతినిధివర్గం ఒక ప్రకటన చేసింది. లెబనాన్ తన ఆంతరంగిక వ్యవహారాల్లో ఐక్యరాజ్య రిపబ్లిక్ జోక్యం కలిగించుకొంటున్నదని చేసిన ఫిర్యాదును గురించి చర్చించేందుకు ఐరాస సర్వసభ్య సమావేశం జరిపించినట్లయితే తాము కోరగలమని ఈ ప్రకటనలో తెలిపారు. ఈ విషయమై సాధ్యమయినంత త్వరలో భద్రతాసమితిలో ఒక తీర్మానాన్ని ప్రవేశపెడతానని అమెరికా శాశ్వత ప్రతినిధి హెన్రీ కాబట్ లాడ్జ్ తెలిపారు.

శిఖరాగ్రస్థాయిలో భద్రతాసమితి ప్రత్యేక సమావేశం జరగాలని అమెరికా, బ్రిటనులు చేసిన ప్రతిపాదనను సోవియటు ఇప్పుడు నిరాకరించింది కాబట్టి సర్వసభ్య సమావేశం జరగాలనే అమెరికా కోరుతున్నదని కాబట్ లాడ్జ్ అన్నారు.

గురువారంనాడు భద్రతాసమితి సమావేశం

భారత కాలమానం ప్రకారం గురువారం అర్ధరాత్రి 12-30 గంటలకు భద్రతా సమితి సమావేశం జరుగుతుందని నేడు అధికార ప్రకటన వెలువడింది.

నంబూద్రిపాద్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా యిచ్చి ప్రజలవద్దకు వెళ్ళి ఇకముందెప్పుడూ కమ్యూనిస్టులు కాల్పులు జరిపరని హామీ యివ్వాలని నేను కోరుతున్నా.

కాంగ్రెసు పార్టీవారు కేరళలో విద్యార్థులను తమ రాజకీయాలకోసం ఉపయోగించుకొంటున్నారని శ్రీ మధులిమాయే విమర్శించారు.

పంత్ : బూర్గుల చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 6

కేరళ గవర్నరు శ్రీ బూర్గుల రామకృష్ణారావు గారు కేంద్ర హోంమంత్రి పండితపంత్‌ను నేడు కూడా కలుసుకొని కేరళ వ్యవహారాలపై సంభాషణలు జరిపారు. శ్రీ రామకృష్ణారావుగారు నేడు శ్రీపంత్ ఆతిథ్యాన్ని స్వీకరించారు.

'జనవాక్య నిర్ధారణద్వారా జోర్డాన్ భవిష్యత్తు తేల్చాలి'

ఇరాక్ ప్రధాని కాసిమ్ సూచన

బాగ్దాద్, ఆగస్టు 6

జోర్డాన్ భవిష్యత్తును తేల్చడానికి జనవాక్య నిర్ధారణ జరపటం ఒక్కటే సరియైన పరిష్కార మార్గమని ఇరాక్ రిపబ్లిక్ ప్రధాని అబ్దుల్ కరీం కాసిమ్ నేడిక్కడ పత్రికావిలేఖరుల గోష్ఠిలో ప్రకటించారు.

"జోర్డాన్ రాజు హుసేన్ మరణశిక్ష విధించారు. అయినా హుస్సేన్‌పైన మేము ఎలాంటి చర్య తీసుకోబోవటంలేదు. జోర్డాన్ ప్రజలే ఆయన భవిష్యత్తు తేలుస్తారు" అని ఆయన అన్నారు.

బాగ్దాద్ కూటమిలో ఇరాక్ వుండటమా లేక దాని నుంచి వైదొలగటమా అన్న విషయం ఆ కూటమిలోని మిగతా దేశాలతో ముందుగా సంప్రతించకుండా తాము నిర్ణయించబోమని ఆయన చెప్పారు.

ఇరాక్ రిపబ్లిక్ రక్షణ విషయం ప్రస్తావిస్తూ ఆయన ఇలా అన్నారు: "ఐరాసలో మా దేశం సభ్యురాలు. మా దేశ భద్రత సంగతి ఐరాసలోని మిగతా సభ్యదేశాల దృష్టిలో కలదనే మేము నమ్ముతున్నాం."

డాంగే సూచన

ఆర్. ఎస్. పి. తిరస్కృతి

క్విలన్, ఆగస్టు 6

కేరళలో కమ్యూనిస్టు పార్టీతో ఐక్య సంఘటన ప్రభుత్వ స్థాపన కోసం కలిసిరావలసిందని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ డాంగే చేసిన ఆహ్వానాన్ని నేడు కేరళ రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ శ్రీకంఠన్ నాయర్ తిరస్కరించారు.

ఈ దశలో శ్రీ డాంగే వామపక్ష ప్రభుత్వ నిర్మాణానికి ఆహ్వానించడం భారత కార్మిక వర్గం భయాందోళనలను తొలగించడానికి, కమ్యూనిస్టుపార్టీ చేతి నెత్తురు మరకలను కడగడానికి తప్ప మరొకందుకు కాదని ఆయన పేర్కొన్నారు.

ఇతర రాష్ట్రాలలోని పెట్టుబడిదారీ పెత్తనంగల కాంగ్రెసు ప్రభుత్వ విధానాలకు ఇక్కడి కమ్యూనిస్టు ప్రభుత్వ విధానం ఏమాత్రమూ తీసిపోదని కేరళ కార్మికులూ విద్యార్థులూ భావిస్తున్నారని శ్రీ కంఠన్ నాయర్ అన్నారు. కమ్యూనిస్టుపార్టీవారు తమ పార్టీవారిని సమ్మెలలోనూ తదితర ప్రత్యక్ష చర్యలలోనూ పాల్గొనవద్దని ఆదేశించడమేకాకుండా ఇతర పార్టీలు లేదదీసే ఉద్యమాలను ప్రతిఘటించవలసిందని కూడా చెప్పారని శ్రీకంఠన్ నాయర్ పేర్కొన్నారు. ఈవిధానం కేరళలో కమ్యూనిస్టు పార్టీవారు దారుణమైన పెట్టుబడిదారీ ఏజంట్లుపాత్రను నిర్వహించేస్థితికి దారి తీసినదన్నారు.

ఆర్ ఎస్ పి వారు 1952 - 1954 లలో కమ్యూనిస్టు పార్టీతోపాటు ఐక్య సంఘటనలో వున్నారనీ, 1957 లో కమ్యూనిస్టులు ఐక్య సంఘటనను రద్దు చేయాలని నిర్ణయించడంతో తాము వైదొలగామని శ్రీ కంఠన్ నాయర్ పేర్కొన్నారు. ఈ సందర్భంలో ఆర్ ఎస్ పి డాంగే ఆహ్వానాన్ని అంగీకరించ కూడదనీ కాగా కమ్యూనిస్టుపార్టీవారు తమ పంథాలో విధానాలను విడనాడి ప్రజలకోర్కెలను మన్నించేపక్షంలో వారు పెట్టు బడిదారుల అనుకూల వైఖరిని విడనాడి కార్మికుల పక్షాలను కాపాడే పక్షంలో కమ్యూనిస్టు ప్రభుత్వానికి ఆర్. ఎస్. పి. పైతికంగా బలమిస్తుందని శ్రీకంఠన్ నాయర్ పేర్కొన్నారు.

శాంతియుత వాతావరణం

ఢేబర్ ప్రకటన

కలకత్తా, ఆగస్టు 6

దేశంలో శాంతియుత వాతావరణం వుండాలనీ లేనిపక్షంలో ఆర్థికాభివృద్ధి కూటుపడుతుందనీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్ నేడు ప్రకటించారు.

ద్వేషంవల్లా అవిశ్వాసం వల్లా ద్వేషం, అవిశ్వాసాలు మాత్రమే కలుగుతాయనీ, ప్రేమవల్ల ప్రేమ పుడుతుందనీ ఆయన అన్నారు. హింస దక్షిణానికాని, ఉత్తరానికాని ఎక్కడ జరిగినా అది మనశ్శాంతిని పోగొడుతుందన్నారు.

కమ్యూనిస్టుపార్టీవారు తమలక్ష్య సిద్ధికై చేపట్టే పద్ధతులను గురించి పునరాలోచించుకోవడం అవసరం అని ఆయన చెప్పారు.

శాంతియుత పద్ధతు లవలంబించడానికి కమ్యూనిస్టుపార్టీ కృతనిశ్చయమైందని అమృతసర్ మహాసభలో చేసిన తీర్మానాన్ని గురించి అనుమానాలు వెలిబుచ్చినందుకు తన సంతాపం విమర్శించారని శ్రీ ఢేబర్ పేర్కొన్నారు కాని కమ్యూనిస్టులు తమ ఆశయసాధనకోసం అవలంబించే పద్ధతులు శాంతియుతంగా లేవని ఆయన పేర్కొన్నారు.

మొన్న మేలో జరిగిన జమ్షెడ్‌పూర్ ఘటనలనుగురించీ, కేరళ వ్యవహారాలను గురించీ ఆయన ప్రస్తావించి ఈ ఉదంతాలను శాంతియుత దృష్టికానికి చిహ్నాలని పేర్కొనడానికి వీల్లేదని శ్రీ అన్నారు.

WANTED AGENTS

"A well established laboratory invites applications for district selling agents, for their quality pharmaceuticals. Only those having effective sales organisation and willing to hold stock. need apply to Premier Pharmaceuticals, 43 Tamarind Lane, Bombay 1"

RONUK

ఎలక్ట్రో ప్లేటింగ్ సాల్టులు

టిన్, జింక్, కాపర్, కాడ్మియం క్రాస్, నికెల్

RONUK INDUSTRIES LTD

BOMBAY - 18.

MICO

నేలలోని చీడ పురుగులను

(వానపాములు, తవుడు పాములు) అదుపులో పెట్టడానికి

"మికో" 20% హెప్టాక్లోర్ ఎమల్సి ఫయబుల్ కాన్సెన్ట్రేట్ వాడండి

కట్ వరమ్ము కు

"మికో" 20% ఎన్‌డ్రిన్ ఎమల్సి ఫయబుల్ కాన్సెన్ట్రేట్ వాడండి

నేలలోని పేడ పురుగులకు

"మికో" హెప్టాక్లోర్ 3% వాడండి. వెంటనే వాడటానికి వీలైనది.

మొక్క చీడ పురుగులకు

"మికో" 25% పారాథియన్ — వెట్టబుల్ పౌడర్ వాడండి.

తేమను పోగొట్టడానికి

మికోవ్ W-50 (50% కాపర్ వెట్టబుల్ పౌడర్)

పౌడరి మిల్డ్యూ 'మికో' 999 వాడండి

మైసూరు ఇన్‌సెక్టిసైడ్స్ కంపెనీ,

31 - ఏ, నాడ్డు బీచ్ రోడ్డు, మద్రాసు — 1.

బాధ్యతగల సంపాదకవర్గం: మోటూరు హనుమంతరావు (అధ్యక్షుడు); కాట్రగడ్డ రాజగోపాలరావు, పేరూరి బలరామమూర్తి — ఎడిటర్, ప్రింటర్, & పబ్లిషర్, విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ - 2.